జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# తన తప్పలకే తాను అనుభవిస్తాడు



మనం అనుభవించేదంతా మనం చేసిన తప్పల

పరిణామమే!



Telugu

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# తన తప్పులకే తాను అనుభవిస్తాడు

మూల గుజరాతి సంకలనం - డా.నీరు బెహన్ అమీన్

తెలుగు అనువాదం - మహాత్మగణం

**ప్రకాశకులు** : అజీత్ సి.పటేల్
దాదా భగవాన్ విజ్ఞాన్ ఫౌండేషన్
1, వరుణ్ అపార్ట్‌మెంట్, 37,శ్రీమాలి సొసైటీ
నవరంగ్‌పురా పోలీస్ స్టేషన్ ఎదురుగా,
నవరంగ్‌పురా, అహ్మదాబాద్ - 380009
గుజరాత్, భారత్
**ఫోన్:** + 91 7935002100, +91 9328661166/77

**కాపీ రైట్** : © Dada Bhagwan Foundation,
5, Mamta Park Society, B\h. Navgujarat College,
Usmanpura, Ahmedabad -380014, Gujarat, India.
**Email :** info@dadabhagwan.org
**Tel :** +91 9328661166/77

**All Rights Reserved. No part of this publication may be shared, copied, translated or reproduced in any form (including electronic storage or audio recording) without written permission from the holder of the copyright. This publication is licensed for your personal use only.**

మొదటి ముద్రణ : October 2015 (1500 Copies)

రెండవ ముద్రణ : December 2025 (500 Copies)

భావ మూల్యం : 'పరమ వినయం', మరియు "నాకు ఎంతమాత్రం తెలియదు. అదే భావన

ధర : 50 Rs/-

ముద్రిక : అంబా మల్టి ప్రింట్
హెచ్.బి.కపాడియా న్యూ హైస్కూల్ ఎదురుగా,
ఛత్రల్-ప్రతాప్పురా రోడ్, ఛత్రల్,
తాలూకా. కలోల్, జిల్లా.
గాంధీనగర్ - 382729, గుజరాత్.
**ఫోన్:** +91 79 3500 2142

**ISBN/eISBN** : 978-93-859120-0-9

**Printed in India**

# త్రిమంత్రం





నమో అరిహంతాణం

నమో సిద్ధాణం

నమో ఆయరియాణం

నమో ఉవజ్ఝాయాణం

నమో లోయే సవ్వ సాహూణం

ఏసోపంచణమోక్కారో,

సవ్వాపావప్పణాసణో

మంగళా ణం చ సవ్వేసిం,

పడమం హవయీ మంగళం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ఓం నమో శివాయ

జై సచ్చిదానంద





# దాదా భగవాన్ ఎవరు?

అది జూన్ 1958 లో ఒక సాయంత్రం సమయం సుమారు 6:00, ప్రదేశం రద్దీగా ఉన్న సూరత్ పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫార్మ్ నం. 3.లో బెంచీ మీద కూర్చునివున్న శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్ అనే దేహమందిరంలో, ప్రకృతిపరంగా, అక్రమ రూపంలో, ఎన్నో జన్మలుగా వ్యక్తమయ్యేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'దాదా భగవాన్' పూర్ణ రూపంలో ప్రకటితమయ్యారు, ఆధ్యాత్మిక అద్భుతంలా. ఒక గంట సమయంలోనే ఆయనకు విశ్వ దర్శనం అయింది. "నేనెవరు? భగవంతుడు ఎవరు? విశ్వాన్నంతా ఎవరు నడిపిస్తున్నారు? కర్మ అంటే ఏమిటి? ముక్తి అంటే ఏమిటి?" ఇలాంటి ప్రపంచంలో ఆధ్యాత్మిక ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది. ఈ విధంగా దైవం, విశ్వానికి సంబంధించిన ఒక అద్వితీయమైన పూర్ణ స్వరూప దర్శనం కావించింది, దాని ఫలస్వరూపమే శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్, గుజరాత్‌లోని చరోతర్ క్షేత్రంలోని భాదరణ్ గ్రామంలో పాటీదార్, ఒక కాంట్రాక్ట్ పని చేసే వ్యక్తి, అయినా కూడా సంపూర్ణ వీతరాగ పురుషుడు.

"వ్యాపారంలో ధర్మం పాటించాలి కాని, ధర్మాచరణలో వ్యాపారం చేయగూడదు" అనే సిద్ధాంతంతోనే ఆయన జీవితమంతా గడిపారు. ఆయన ఎప్పుడూ ఎవరి దగ్గరి నుంచీ డబ్బు తీసుకోలేదు సరికదా తన ఆదాయం నుంచే తీర్థయాత్రలు చేసే భక్తులకు ఆర్థిక సహాయం చేసారు.

ఆ విధంగా ఆయనకు కేవలం రెండు గంటలలోనే సిద్ధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ఉపయోగించి, ఆయన ఎందరో ముముక్షువులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించారు. దాన్ని ఆయన అక్రమ మార్గం అని అన్నారు. అక్రమ అంటే ఒక క్రమం లేని అర్థం. క్రమం అంటే ఒక మెట్టు పైన మరో మెట్టుని క్రమంగా ఎక్కుతూ వెళ్ళటం. అక్రమ మార్గమంటే షార్ట్‌కట్‌లో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకోవటం.

ఆయన "దాదా భగవాన్ ఎవరు" అన్న రహస్యాన్ని స్వయంగా చెప్తూ, "మీ ముందు కనిపిస్తున్న ఈ ఆకారం దాదా భగవాన్ కాదు. ఈయన ఎ.ఎమ్.పటేల్. మేము ఒక జ్ఞానపురుషుడను, లోపల ప్రకటితమైనది దాదా భగవాన్. దాదా భగవాన్, 14 లోకాలకు నాథుడు. ఆయన మీలో కూడా ఉన్నాడు. అందరిలోనూ ఉన్నాడు. మీలో అవ్యక్త రూపంలో ఉన్నాడు, నాలో సంపూర్ణ రూపంలో వ్యక్తమై ఉన్నాడు. ఆ దాదా భగవాన్ గారికి నేను కూడా ప్రణామం చేస్తాను"

# ఆత్మజ్ఞానానికి ప్రత్యక్ష లింక్

"నేను నా చేతులతో కొందరికి సిద్ధిని ప్రసాదించబోతున్నాను. నా తర్వాత ముందుకు నడిపేవాళ్ళు ఉండాలి కదా! నా తర్వాత కూడా మనుషులకు మార్గం చూపించేవాళ్ళుండాలి కదా!"

–దాదాశ్రీ

పరమ పూజ్య దాదాశ్రీ పల్లెపల్లెకు దేశవిదేశాలలో తిరుగుతూ ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగిస్తూవచ్చారు. వీరు తమ జీవితకాలంలోనే పూజ్య డా.నీరు బెహన్ అమీన్ (నీరూ మా) కి ఆత్మజ్ఞానాన్ని కలిగించి జ్ఞానసిద్ధిని ప్రసాదించారు. దాదాశ్రీ దేహాన్ని చాలించిన తర్వాత నీరూ మా, ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని నిమిత్త భావనతో చేస్తూవస్తున్నారు. పూజ్య దీపక్ భాయ్ దేశాయ్‌కి దాదాశ్రీ, సత్సంగాన్ని నిర్వహించే సిద్ధిని ప్రసాదించారు. నీరు మా సమక్షంలోనే, ఆమె ఆశీర్వాదంతోనే పూజ్య దీపక్ భాయి దేశవిదేశాలలో ఎన్నో ప్రాంతాలకు వెళ్ళి, ముముక్షువులకు ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించి వచ్చారు. ఆ పని ఇప్పటికీ నీరూమా దేహాంతం తర్వాత కూడా కొనసాగుతూనేవుంది. ఆత్మజ్ఞాన ప్రాప్తి తర్వాత ఎందరో ముముక్షువులు ప్రపంచంలో ఉంటూ, తమ తమ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ, ముక్త పురుషులుగా ఆత్మానందాన్ని అనుభవిస్తున్నారు.

ఈ గ్రంథంలో ముద్రితమైన వాణి, మోక్షార్థుల మార్గదర్శనంలో ఎంతో ఉపయోగకరం. కానీ, మోక్షప్రాప్తి కోసం ఆత్మజ్ఞానాన్ని పొందటం అవసరం. అక్రమ మార్గంలో ఆత్మజ్ఞానాన్ని పొందేందుకు ఇప్పటికీ మార్గం తెరిచేవుంది. దీపకళిక మరో దీపాన్ని వెలిగించినట్లుగానే, ప్రత్యక్షంగా ఆత్మజ్ఞాని నుంచే ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించుకొని తన ఆత్మను జాగృతం చేసుకోవచ్చు.

# విన్నపం

జ్ఞాని పురుషులు పూజ్య దాదాభగవాన్ శ్రీముఖం నుంచి వెలువడ్డ ఆధ్యాత్మిక, వ్యావహారిక జ్ఞానానికి సంబంధించిన వాణిని రికార్డ్ చేసి, దానిని సంకలన సంపాదకీయాలతో పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుంది. వివిధ విషయాల మీద వెలువడిన అద్భుతమైన సారస్వత సంకలనాన్ని ఈ పుస్తకాలలో చూస్తారు. అవి కొత్తగా చేరిన పాఠకులకు కూడా ఒక వరంలా పనిచేస్తుంది.

ఈ అనువాదాలలో, స్వయంగా దాదాజీ వాణిలాగానే వినిపించే విధంగా ఉండేందుకు విశేష ప్రయత్నాలు జరిగాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాలలో తెలుగు వ్యాకరణానికి భిన్నంగా ఉందనిపించవచ్చు. కానీ, దాని వెనుకనున్న లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో ఎన్నో చోట్ల నిఘంటువులలోని వాక్యాలు కాక, దాదాశ్రీ ఉపయోగించిన వ్యాక్యాలను ఎక్కువ స్పష్టత రావటం కోసం తీసుకుని రాయటం జరిగింది. అందువలన కొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలనే దీనికి మూలమైన హిందీ పుస్తకంలో హిందీ పదాలలా రాయటం జరిగింది. అదే దాదాశ్రీ శ్రీముఖం నుంచి వెలువడిన గుజరాతీ మాటలనైతే యథాతథంగా ఇటాలిక్స్‌లో రాయటం జరిగింది. ఎందుకంటే, వాటికి సమానమైన, వాటి పూర్తి అర్థాన్నిచ్చే హిందీ పదాలు లేవు కనుక. కాకపోతే వాటికి దగ్గర్లో ఉన్న హిందీ పదాలను ఆ పుస్తకాలలో చివర్లో ఇచ్చారు.

ఒక జ్ఞాని వాక్యాలను హిందీలో అనువాదం చేయటానికి వారి వంతు ప్రయత్నం చేసామని చెప్తున్నారు. అదే ప్రయత్నం తెలుగులో కూడా జరిగింది. కాకపోతే దాదాశ్రీ అందించిన ఆత్మజ్ఞానాన్ని యథాతథంగా పొందాలంటే, దాన్ని గుజరాతీలో చదివితేనే ఆ పని పూర్తిగా జరుగుతుంది. జ్ఞానపు లోతులలోకి వెళ్ళాలంటే, ఆ వాక్యాలలోని మర్మాన్ని పూర్తిగా అవగతం చేసుకోవాలంటే గుజరాతీ భాషను నేర్చుకోమని మేమివ్వగల సలహా.

అనువాదంలోని లోపాలకు మమ్మల్ని క్షమించవలసిందిగా ప్రార్థన.

# సంపాదకీయం

ఏ తప్పు లేకుండానే అనుభవించవలసివస్తే, హృదయం ద్రవించి మళ్ళీ మళ్ళీ అడుగుతుంది, ఇందులో నా తప్పేముంది అని. ఇందులో నేను తప్పేమిటి? అయినా జవాబు దొరకదు. అప్పుడు తనలోపలే ఉండే వకీలు తన వకాలత్‌ని మొదలపెట్టి అంటాడు, ఇందులో నీ తప్పేమీ లేదు అని. అంటే తప్పు ఎదుటివారిదే అని కదా. చివరకు మనల్ని ఒప్పిస్తాడు. జస్టిఫై చేయిస్తాడు, 'కానీ, అతను అలా చేసుండకపోతే, నేను అటువంటి తప్పెందుకు చేయవలసివుంటుంది, లేదా అనవలసివుంటుంది?' అలా నీ తప్పిదాన్ని కప్పిపుచ్చుతుంది, తప్పు ఎదుటివారిదే అని ప్రమాణితం చేస్తుంది. ఇక కర్మ పరంపర తయారౌతుంది.

పరమ పూజ్య దాదాశ్రీ, సామాన్య జనులకు కూడా అన్ని రకాలుగా సమాధానపరచారు. జీవితంలో ఉపయోగపడే సూత్రాన్ని ఎటువంటిదాన్ని ఇచ్చారు, ఈ జగత్తులో తప్పెవరిది అని. దొంగదా లేక దొంగతనానికి గురైనవారిదా? ఆ ఇద్దరిలో అనుభవిస్తున్నవారెవరు? ఎవరు దొంగతనానికి గురయ్యారో వాళ్ళే కదా అనుభవిస్తున్నారు? ఎవరు అనుభవిస్తున్నారో వాళ్ళదే తప్పు. దొంగ పట్టుబడ్డ తర్వాత అనుభవిస్తాడు. ఈ రోజు నీ తప్పుకి నీకు దండన లభించింది. నీవు స్వయంగా అనుభవించి, ఇక దోషాన్ని ఎవరికి అంటగట్టాలి? ఇక ఎదుటివాడు నిర్దోషిగానే కనిపిస్తాడు కదా. నీ చేతుల నుంచి టీసెట్ (టీ కప్పులు) పడి పగిలిపోతే ఎవర్ని అంటారు? అదే పనిమనిషి చేతిలో పగిలితే? అతనిదే అనిపిస్తుంది. ఇంట్లో, వ్యాపారంలో, అన్నిచోట్లా, 'తప్పెవరిది?' అని వెతికితే, అది శోధించటానికి, 'ఎవరు అనుభవిస్తున్నారు?' అన్నది చూడండి. అతనిదే తప్పు. ఎంతవరకు తప్పు ఉంటే అంతవరకు అనుభవించవలసిందే. తప్పు పూర్తయితే, ప్రపంచంలో ఏ వ్యక్తీ, ఏ సంయోగం, మనల్ని భోక్తని చేయలేదు.

ప్రస్తుత సంకలనంలో దాదాశ్రీ, 'తన తప్పుకే తాను అనుభవిస్తాడు' అనే విజ్ఞానాన్ని తెరిచి చూపించారు. దాన్ని ఉపయోగించినట్లయితే, మన కష్టాలన్నిటికీ సమాధానం లభిస్తుంది. అటువంటి అమూల్యమైన జ్ఞానసూత్రమిది!

జై సచ్చిదానంద

**-డా.నీరు బెహన్ అమీన్**

## దాదా భగవాన్ నిర్వచించిన

# “తన తప్పులకే తాను అనుభవిస్తాడు”

### ప్రకృతి న్యాయస్థానంలో.....

ఈ జగత్తులో న్యాయాధిపతులు అన్నిచోట్లలోను ఉన్నారు. కానీ కర్మ జగత్తులో న్యాయాధిపతి ఒక్కటే, ‘తన తప్పులకి తాను అనుభవించాల్సిందే’ అన్నది. ఇదొక్కటే న్యాయం. దీనితోనే జగత్తంతా నడుస్తోంది. భ్రాంతి న్యాయంతో ప్రపంచం తయారైంది.

క్షణమాత్రమైనా జగత్తు న్యాయం నుంచి తప్పుకోదు. ఎవరిని సత్కరించాలో వాళ్ళని సత్కరిస్తుంది. ఎవరిని దండించాలో వాళ్ళని దండిస్తుంది. జగత్తు న్యాయం నుంచి బయటకు రాదు. న్యాయంలోనే ఉంటుంది. సంపూర్ణంగా న్యాయపూర్వకమైనది. కానీ ఎదుటివారి దృష్టిలోకి అది రాదు. అందుకే అర్థం చేసుకోలేరు. ఆ దృష్టి నిర్మలమైనపుడు, న్యాయం కనిపిస్తుంది. స్వార్థ దృష్టి ఉన్నంత వరకు న్యాయం ఎలా కనిపిస్తుంది?

### బ్రహ్మాండానికి యజమాని అయినవాడికి అనుభవించటం ఎందుకు?

ఈ జగత్తంతా మన యాజమాన్యంలోనే ఉంది. మనమే స్వయంగా ఈ

బ్రహ్మాండానికి యజమానులం. అయినా ఎందుకు దుఃఖాలను అనుభవించవలసి వస్తోంది? దీన్ని వెతికి పట్టుకోండి. ఇదేమిటంటే, మనం మన సొంత తప్పిదాలకే బంధించబడ్డాం. ఎవరో వచ్చి మనలను బంధించలేదు. కనుక తప్పు పూర్తయితే ఇక ముక్తే. నిజానికి మనం ముక్తులమే కానీ, చేసిన తప్పు వలన బంధించబడి అనుభవిస్తున్నాం.

తనే న్యాయాధికారి, తనే నేరస్తుడు, తనే వకీలు అయినట్లయితే న్యాయం ఎవరి పక్షాన ఉంటుంది? తన పక్షంలోనే కదా! మీకు అనుకూలంగా ఉండే విధంగానే న్యాయం చేస్తారు కదా! అంటే తాను నిరంతరం తప్పులు చేస్తుండటమే జరుగుతుంటుంది. జీవి, బంధంలోకి ఇలాగే వస్తుంటాడు. లోపలి నుంచి న్యాయాధికారి, 'నువ్వు తప్పు చేసావు' అంటాడు. కానీ లోపలే ఉన్న వకీలు వకాలతులో, 'ఇందులో నా తప్పేముంది?' అంటాడు. అలా అని తనంతట తానుగానే బంధంలోకి వచ్చేస్తాడు. తన ఆత్మ ప్రయోజనంలోనే, ఎవరి దోషంతో బంధింపబడ్డాడు అన్నది తెలుసుకోవాలి. ఎవరు అనుభవిస్తున్నారో వాళ్ళదే దోషం. లౌకిక భాషలో చూస్తే అది అన్యాయమే కానీ భగవాన్ భాషలో న్యాయం, 'తన తప్పుకే తాను అనుభవిస్తున్నాడు' అని అంటుంది. ఈ న్యాయంలో, బయటి నుండి ఒక న్యాయాధిపతి అవసరమే ఉండదు.

జగత్తులోని ప్రజలకు వాస్తవికత, రహస్య జ్ఞానం మీద అవగాహనే లేనేలేదు. ఎవరివలన దారితప్పి తిరుగుతున్నారో ఆ అజ్ఞానం-విజ్ఞానం గురించైతే అందరికీ తెలుసు. జేబు కట్ అయితే అందులో తప్పెవరిది? ఇతని జేబు కట్ అవలేదు, నీదేం ఎందుకు కట్ అయింది? మీ ఇద్దరిలో అనుభవిస్తున్నవారెవరు? 'మీ తప్పులకే మీరు అనుభవిస్తారు!' ఇది దాదా జ్ఞానంలో 'యథాతథంగా' చూసారు, తన తప్పులకే తాను అనుభవిస్తారని.

## సహించాలా, సమాధానపడాలా?

లోకులు, సహనశక్తిని పెంచుకోమని అంటారు. అయితే అది ఎప్పటివరకు ఉండగలుగుతుంది? జ్ఞానమనే తాడు చివరివరకు వస్తుంది. సహనశక్తి అనే

తాడు ఎంతవరకు వస్తుంది? సహనశక్తి లిమిటెడ్, జ్ఞానం అన్‌లిమిటెడ్. ఈ జ్ఞానం ఎటువంటిదంటే, కించిత్‌మాత్రమైనా సహించవలసిన అవసరం ఉండదు. సహించటమంటే ఇనుమును కంటితో చూసి కరిగించటంలాంటిది. అంటే శక్తి కావాలి. అయితే జ్ఞానంతో, కించిత్‌మాత్రమైనా సహించకుండానే పరమానందంతో పాటుగా ముక్తి! అంతేకాక లెక్క పూర్తవుతోంది, ముక్తులౌతున్నారు అన్న అవగాహన వస్తుంది.

బాధను అనుభవిస్తున్నవారెవరైతే ఉన్నారో అది వాళ్ళ తప్పిదమే, సుఖాన్ని అనుభవస్తున్నవారికి అది వారి బహుమానం. కానీ భ్రాంతి న్యాయం నిమిత్తులను పట్టుకుంటుంది. భగవాన్ న్యాయం సత్యమైన న్యాయం. అది నిజంగా ఎవరిది తప్పో వాళ్ళనే పట్టుకుంటుంది. ఈ న్యాయం ఎగ్జాక్ట్‌గా ఉంటుంది, అందులో మార్పులు చేసే వీలుండదు. జగత్తులో, ఎవరికైనా *భోగవటా* (సుఖదుఃఖాల ప్రభావం) ఇవ్వగల న్యాయం ఏదీ లేదు. సర్కారు న్యాయం కూడా *భోగవటాని* ఇవ్వలేదు.

మీ చేతి నుండి టీ కప్పు పగిలిపోయిందంటే మీకు బాధ కలుగుతుంది. మీ చేతినుండే పగిలితో అందులో సహించటమనేది ఉంటుందా? అదే మీ కొడుకు పగలగొడితే మీకు బాధ, చింత, మంట కలుగుతాయి. మీరు చేసిన తప్పుల బాపతు లెక్కేనని అనుకుంటే మీకు బాధ కాని చింత కాని ఉంటాయా? ఇతరుల తప్పులను వెతికిపట్టుకుని బాధ, చింత పెట్టుకుంటారు, రాత్రింబవళ్ళు మంటతో రగిలిపోతుంటారు. అన్నిటికన్నా మించి, అదంతా సహించివలసి వస్తోందన్న భావన మీకు ఎక్కువగా ఉంటుంది.

మన తప్పేదో ఉండబట్టే ఎదుటి మనిషి మనల్ని ఏదైనా అంటాడు కదా! మరి ఆ తప్పును అంతం చేయండి! ఈ జగత్తులో ఏ జీవి, మరో జీవికి కష్టం కలిగించలేదు. అంత స్వతంత్రులే కానీ ఎవరైనా కష్టం కలిగిస్తున్నారంటే అందుకు లోగడ మీరు జోక్యం చేసుకునివుంటారు. అంటే, తప్పును అంతం చేసెయ్యి. ఇక బాకీ ఉండకుండా పోతుంది.

**ప్రశ్నకర్త:** ఈ థియరీ సరిగ్గా అర్థమైతే మనసులోని అన్ని ప్రశ్నలకూ సమాధానం లభిస్తుంది.

**దాదాశ్రీ:** సమాధానం కాదు, ఎగ్జాక్ట్ అలాగే ఉంది. ఇది సేకరించింది కాదు. బుద్ధిపూర్వకంగా చెప్పే మాటలు కావు. ఇది జ్ఞానపూర్వకం.

## ఈ రోజుల్లో నేరస్థుడు ఎవరు?
## దోపిడీ చేసేవారా, దోపిడీ అయినవారా?

వార్తల్లో రోజూ వస్తుంటుంది, 'ఈరోజు ట్యాక్సీలో ఇద్దరు వ్యక్తులు ఒకరిని దోపిడీ చేసారని, ఫలానా ఫ్లాట్‌లో మహిళను బంధించి దోపిడీ చేసారని'. ఇలాంటి వార్తలు విని, నేను కూడా అలాగే దోపిడీ గురైతే అనుకుంటూ, మనం గాభరాపడనక్కర్లేదు. అలాంటి వికల్పం చేసుకోవటం కూడా అపరాధమే. దానిబదులు నువ్వు ఎప్పటిలా సహజంగానే బయట తిరుగు! మీ ఖాతాలో ఉంటే తీసుకుని పోతాడు. లేకపోతే ఎవరి బాబు కూడా ఏమీ చెయ్యలేరు. అందువలన నీవు నిర్భయంగా బయట తిరుగు. పత్రికలవాళ్ళు రాసారంటే మనం భయపడి పోతామా? డివోర్స్ చాల తక్కువగా ఉంటాయన్నది నిజమే. కానీ అది పెరుగుతుంటే అందరికీ శంక మొదలౌతుంది, 'నాకు కూడా డైవర్స్ అయితేను?' అని. ఏదైనా ఒక ప్రదేశంలో ఒక లక్షమంది దోపిడీకి గురైనప్పటికీ అక్కడ కూడా మీరు భయపడవలసిన అవసరం లేదు. మీ పైన ఎవరి బాబు కూడా లేడు.

దోపిడీ చేసినవాడు అనుభవిస్తాడా లేక దోపిడీకి గురైనవాడు అనుభవిస్తాడా? ఎవరు అనుభవిస్తున్నారు అన్నది చూడాలి. దోపిడీచేసేవాడు ఎదురయ్యాడు, దోపిడీ చేసాడు. ఇప్పుడు ఇక దుఃఖించవద్దు. ముందుకు సాగు.

ఈ జగత్తు ఉన్నది దుఃఖాన్ని అనుభవించటానికి కాదు. సుఖాన్ని అనుభవించటానికి. ఎవరి వాటాలో ఎంత ఉంటే అంత. కొందరు కేవలం సుఖాన్నే అనుభవిస్తుంటారు. కొందరు సదా దుఃఖాన్నే అనుభవిస్తుంటారు. ఎందుకలా? తను స్వయం తెచ్చుకున్న ఖాతా లెక్కలవి, అందుకని.

'తన తప్పులకే తాను అనుభవిస్తారు' అనే సూత్రాన్ని ఇంట్లో గోడ మీద రాసి పెట్టుకుంటే, అనుభవించే సమయంలో తెలుస్తుంది తప్పు ఎవరిది అన్నది. అందుకే చాలమంది ఇళ్ళల్లో పెద్ద పెద్ద అక్షరాలలో రాసివుంటుంది, 'తన తప్పులకే తాను అనుభవిస్తారు' అని. ఇక అది మర్చిపోవటమనేది జరగదు.

ఎవరైనా వ్యక్తి జీవితాంతం ఈ సూత్రాన్ని దాని యథార్థ రూపంలో అర్థం చేసుకున్నట్లయితే ఇక అతనికి ఎవరినో గురువును చేసుకోవలసిన అవసరం ఏమీ ఉండదు. ఈ సూత్రమే అతన్ని మోక్షానికి తీసుకునివెళ్ళగలుగుతుంది.

## అద్భుతమైన వెల్డింగ్ చేయబడింది, ఇది

'తన తప్పులకే తాను అనుభవిస్తారు' అనేది చాల గొప్ప సూత్రం. సంయోగంవలన ఆ కాలానికి చెందిన లెక్కతో పదాల వెల్డింగ్ జరుగుతుంది. వెల్డింగ్ చేయకపోతే పని జరగదు కదా! వెల్డింగ్ అవవలసిందే. ఈ పదాలు వెల్డింగ్ చేయబడివున్నాయి. ఈ మాట మీద ఒక పెద్ద పుస్తకమే రాయవచ్చు. అంతటి సారం కలది.

'తన తప్పులకే తాను అనుభవిస్తాడు' అని చెప్తే చాలు, ఒక పక్క పజిల్ అంతా విడిపోతుంది, ఇక రెండవది 'వ్యవస్థితం' అని అంటే రెండవ పక్క కూడా పజిల్ విడిపోతుంది. తాను అనుభవించే దుఃఖానికి కారణం, తన సొంత తప్పిదమే కాని, మరెవరి తప్పు కాదు. ఆ దుఃఖాన్ని కలిగించే వ్యక్తి తప్పు కాదు. ప్రపంచంలో దుఖాన్ని కలిగించే మనిషిదే తప్పు అని నమ్ముతారు కాని, భగవాన్ న్యాయం ప్రకారం 'అనుభవించేవాడిదే తప్పు'.

**ప్రశ్నకర్త :** దుఃఖం కలిగించేవాడు అనుభవించవలసి వస్తుంది కదా?

**దాదాశ్రీ :** ఆ తర్వాత అతను అనుభవించినపుడు అతని తప్పు అనిపించుకుంటుందిలే కాని, ఈ రోజు మీ తప్పు పట్టుబడింది కదా.

## తప్పు తండ్రిదా, కొడుకుదా?

ఒక తండ్రి ఉన్నాడు. అతని కొడుకు రోజూ రాత్రి రెండు గంటలకు ఇంటికి వస్తాడు. యాభైలక్షల ఆస్తికి ఏకైక వారసుడు. కొడుకు వచ్చాడా ఇంకా లేదా అని తండ్రి ఎదురుచూస్తూ వుంటాడు. తీరా కొడుకు వచ్చిన తర్వాత చూస్తే తడబడే అడుగులతో లోపలికి వస్తుంటాడు. ఐదార్లు సార్లు తండ్రి నచ్చచెప్పటానికి ప్రయత్నం చేస్తే కొడుకు ఎదురుతిరిగాడు. దానితో నోరు మూసుకుని తిరిగివచ్చేసాడు. ఇక నాలాంటివాడు ఎవరైనా, 'వదిలెయ్యి ఈ జంఝాటమంటా. అతన్ని అలాగే ఉండనీ. నువ్వెళ్ళి పడుకోరాదు!' అంటే, 'నా కొడుకు కదా!' అని జవాబిస్తాడు. చూడు మరి అందులోంచే జన్మించనట్లు!

అంటే కొడుకు వస్తాడు, నిద్రపోతాడు. 'కొడుకు నిద్రపోతాడు, ఆ తర్వాత మీరు కూడా నిద్రపోతారు కదా!' అని అడిగాను. దానికతను, 'నాకు నిద్ర ఎలా పడుతుంది? ఈ దున్నపోతు తాగి వస్తాడు, నిద్రపోతాడు. కాని నేను దున్నపోతును కానుగా?' అంటాడు. నేను, 'అతనైతే తెలివైనవాడు' అంటాను. చూడు ఈ తెలివైనవాడు బాధపడుతున్నాడు. అప్పుడు నేను, 'ఎవరి తప్పుకి వారు అనుభవిస్తారు' అన్నాను. అతను, 'అనుభవిస్తున్నది నేనే! రాత్రంతా జాగరణే...' అంటే, 'అతని తప్పు లేదు. ఇందులో తప్పు మీదే. పోయిన జన్మలో మాయమాటలు చెప్పి మీరు అతన్ని పాడుచేసారు. దాని పరిణామం ఇలా వచ్చింది. మీరు చెడగొట్టారు. ఇప్పుడు అదే సరుకుని వాపసు ఇవ్వటానికే వచ్చాడు' అన్నాను. మిగతా ముగ్గురు కొడుకులు చాల మంచివాళ్ళు కదా. వాళ్ళ వలన ఆనందపడరెందుకు? అన్నీ మనం తెచ్చిపెట్టుకున్న కష్టాలే. ఈ జగత్తుని అర్థం చేసుకోవాలి. ఆ చెడిపోయిన ముసలాయన కొడుకుతో ఒక రోజు నేను, 'అరె, నీ తండ్రికి ఎంత బాధ కలుగుతోంది! నీకు బాధేమీ లేదా?' అని అడిగాను. ఆ కుర్రవాడు, 'నాకేం బాధ? తండ్రి సంపాదించి పెట్టాడు కదా ఇక నాకేం చింత? నేను మజా చేసుకుంటున్నా' అన్నాడు.

అంటే, తండ్రి కొడుకులలో ఎవరు అనుభవిస్తున్నట్లు? తండ్రి! కాబట్టి తండ్రిదే తప్పు. తన తప్పుకి తానే అనుభవిస్తాడు. కొడుకు జూదం ఆడినా మరేం

చేసినా, అతని తమ్ముళ్ళయితే హాయిగా నిద్రపోతారు కదా. అతని తల్లి కూడా హాయిగా నిద్రపోతుంది కదా. కానీ ఈ అభాగ్యపు ముసలాయన మాత్రమే నిద్రపోకుండా ఉంటాడు. అందువలన అతనిదే తప్పు. అతని తప్పేమిటి? అంటే, ఈ ముసలాయన పూర్వజన్మలో ఆ అబ్బాయిని పాడుచేసాడు. అందువలన ఆ పూర్వజన్మ ఋణానుబంధం బంధించింది, ఆ కారణంగా ముసలాయనకి అలాంటి *భోగవటా* (అనుభవం) కలుగుతుంది. మరి ఆ అబ్బాయి తన తప్పు కి అనుభవిస్తాడు– తన తప్పు పట్టుబడ్డప్పుడు. ఇద్దరిలో ఎవరు బాధపడుతున్నారు? ఎవరైతే బాధ పడుతున్నారో, అతనిదే తప్పు. అతను ఈ మాత్రం నియమాన్ని అర్థం చేసుకుంటే, మోక్షమార్గం పూర్తిగా తెరుచుకుంటుంది.

ఇక ఆ తండ్రికి ఇలా తెలియజేసాను, 'ఇప్పుడు మీరు అతను బాగుపడే మార్గంలో వెళ్ళాలి. ఏం చేస్తే అతనికి లాభం ఉంటుందో, అతనికి నష్టం కలుగదో, అటువంటి ప్రయోజనకరమైన పనులు చేయాలి. మానసికంగా బాధ పెట్టుకోవద్దు. అతని కోసం శారీరక శ్రమ, అలాంటివన్నీ చెయ్యాలి. మీ దగ్గర డబ్బులు ఉంటే ఇవ్వండి కానీ మనసులో బాధ పెట్టుకుని కాదు.

లేకపోతే మన దగ్గర నియమం ఏమిటి? తన తప్పుకి తానే అనుభవిస్తాడు. కొడుకు తాగి వస్తాడు, హాయిగా నిద్రపోతాడు, మీకేమో రాత్రంతా నిద్ర రాదు. మీరు నాతో, 'వీడు దున్నపోతులా నిద్రపోతున్నాడు' అంటారు. నేను అనేది ఏమిటంటే, 'అరె, మీరు అనుభవిస్తున్నారు కాబట్టి తప్పు మీది. అతను అనుభవిస్తే అతని తప్పు అనిపించుకుంటుంది'

**ప్రశ్నకర్త :** తల్లిదండ్రులు తమ తప్పులకు అనుభవిస్తే, అది వాళ్ళ మమత, బాధ్యతల కారణంగా అనుభవిస్తున్నారు కదా?

**దాదాశ్రీ :** కేవలం మమత, బాధ్యతలే కాదు, ముఖ్య కారణం, వాళ్ళు చేసిన తప్పు. మమత కాకుండా మరేమైనా కాజెస్ ఎన్నో ఉంటాయి. కానీ నువ్వు అనుభవిస్తున్నావు కదా అందువలన నీదే తప్పు. అందువలన ఎవరి తప్పులనూ వెతకవద్దు. లేకపోతే మళ్ళీ వచ్చే జన్మలో ఆ లెక్క బంధిస్తుంది.

అనగా, ఈ రెండు న్యాయాలు పూర్తిగా వేరువేరు. ప్రకృతి న్యాయానికి విలువనిస్తే మీ మార్గం సరళమౌతుంది. ప్రభుత్వ న్యాయానికి మొగ్గితే, చిక్కులలో పడతావు.

**ప్రశ్నకర్త :** కానీ దాదా, అతనికి తన తప్పు కనిపించాలి కదా?

**దాదాశ్రీ :** లేదు అతనికి కనిపించదు. కాని అతనికి చూపించేవారు కావాలి. అతను అతనికి విశ్వసనీయుడు అయ్యుండాలి. ఒకసారి తన తప్పును తాను చూసుకోగలిగితే, రెండు మూడుసార్లలో అతనికి అనుభవంలోకి వచ్చేస్తుంది.

అందువలన నేను ఏమన్నానంటే, ఈ విషయం అర్థం కాకపోతే ఇంట్లో 'తన తప్పుకే తాను అనుభవిస్తాడు' అని ఈ మాత్రం రాసిపెట్టుకో. మిమ్మల్ని అత్తగారు బాగా సతాయిస్తుంటే, రాత్రి మీకు నిద్ర రాకపోతే, వెళ్ళి చూస్తే అత్తగారు గుర్రుకొట్టి నిద్రపోతుంటే, అప్పుడు అర్థం కాదా 'తప్పు నాదే' అని? అత్త హాయిగా నిద్రపోతోంది. తన తప్పుకే తాను అనుభవిస్తారు. ఈ మాట మీకు నచ్చిందా లేదా? అయితే, తన తప్పుకే తాను అనుభవిస్తారు అని ఈ మాత్రం అర్థం చేసుకుంటే, ఇంట్లో అసలు ఒక్క జగడం కూడా జరగదు.

జీవితాన్ని జీవించటం నేర్చుకోండి. ఇంట్లో జగడాలు తగ్గిపోతాయి. ఆ తర్వాత మరేమైనా నేర్చుకోండి.

## ఎదుటి వ్యక్తి అర్థం చేసుకోకపోతే ఏమౌతుంది?

**ప్రశ్నకర్త :** కొందరు ఎలా ఉంటారంటే, మనం ఎంత బాగా ప్రవర్తించినా కూడా వాళ్ళు దాన్ని అర్థం చేసుకోరు.

**దాదాశ్రీ :** వాళ్ళు అర్థం చేసుకోరు అంటే, అందులో మన తప్పే- మనకు అర్థం చేసుకునేవాళ్ళు ఎందుకు దొరకలేదు? వీళ్ళతో మనకి ఎందుకు సంయోగం జరిగింది? మనకి ఎప్పుడైనా ఏమైనా అనుభవించవలసి వచ్చిందంటే, అది మన తప్పిదం వలన కలిగిన పరిణామమే.

**ప్రశ్నకర్త:** అప్పుడు, 'మన కర్మ అలాంటిది' అని అర్థం చేసుకోవాలా?

**దాదాశ్రీ:** తప్పకుండా! మన తప్పే లేకపోతే మనకి అనుభవించాల్సిన అవసరమే ఉండదు. ఈ జగత్తులో, మనకి కించిత్‌మాత్రమైనా దుఃఖాన్ని కలిగించగలిగేవారు ఎవరూ లేరు కనుక అది మన తప్పిదమే. ఎదుటివారి తప్పేమీ లేదు. వాళ్ళు నిమిత్తులు మాత్రమే. అందుకే 'తన తప్పులకు తానే అనుభవిస్తాడు'.

ఎవరైనా భార్యాభర్తల మధ్య చాల జగడాలు జరుగుతున్నట్లయితే, వాళ్ళు పడుకున్న తర్వాత నెమ్మదిగా వెళ్ళి చూడు, భార్యేమో మంచి నిద్రలో ఉంటుంది, భర్త పక్కలో అటు ఇటు పొర్లుతుంటాడు. అలాంటప్పుడు అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, తప్పు భర్తదేనని. ఎందుకంటే భార్య అనుభవించటం లేదు కనుక. ఎవరి తప్పయితే ఉంటుందో, వారే అనుభవిస్తారు. ఒకవేళ భర్త నిద్రపోతుంటే, తప్పు భార్యదని అర్థం చేసుకోండి. 'ఎవరి తప్పులకు వాళ్ళే అనుభవిస్తారు'. ఇది ఒక గుహ్యమైన 'సైన్స్'. జగత్తంతా నిమిత్తుల మీదనే వేటు వేయటానికి పోతుంది.

## ఇందులో ఏది న్యాయం?

జగత్తు నియమానుసారం నడుస్తోంది. ఇది ఒట్టిగా అంటున్న మాటలు కావు. నిరంతరం వరల్డ్‌ని రెగ్యులేషన్‌లో ఉంచేందుకు దీనికి 'రెగ్యులేటర్ ఆఫ్ ది వరల్డ్' కూడా ఉన్నారు.

బస్టాండ్‌లో ఒక యువతి నిలబడివుంది. అలా బస్టాండ్‌లో నిలబడి వుండటం తప్పేమీ కాదు కదా! ఇంతలో ఒక వైపు నుంచి ఒక బస్సు బస్టాండ్ మీదకు ఎక్కేస్తుంది. అందుకు కారణం డ్రైవర్ చేతిలో నియంత్రణ తప్పింది. అందువలన అది ఫుట్‌పాత్ మీదకు ఎక్కి, ఆ యువతి మీదకు ఎక్కుతుంది, బస్టాండ్‌కి కూడా నష్టం కలిగిస్తుంది. అక్కడ ఐదు వందల మంది గుమికూడుతారు. జరిగినదానికి న్యాయం చేయమని వాళ్ళని అడగండి, వాళ్ళేమంటారు, 'పాపం ఈ మహిళ తన తప్పేమీ లేకుండానే చనిపోయింది. ఇందులో మహిళ తప్పేముంది?

డ్రైవరే చేతకానివాడు' అని కదా. ఆ తర్వాత నలుగురైదుగురు తెలివైనవాళ్ళు ముందుకు వచ్చి, 'ఈ బస్సు డ్రైవర్లు ఎలాంటివాళ్ళు, వీళ్ళని జైల్లో వేయాలి, ఇంకా అలా చేయాలి. ఆమె బస్టాండ్‌లో నిలబడివుంది, పాపం ఆమెదేం తప్పు?' అంటారు. అరె, మీకు ఆమె తప్పేమిటో తెలియదు. ఆమె తప్పు ఉండబట్టే ఆమెకి మరణం ప్రాప్తించింది. ఇక ఈ డ్రైవర్ తప్పు, అది పట్టుబడ్డప్పుడు తెలుస్తుంది. అతని మీద కేసు నడిచి, అతను అపరాధి అని తేలినప్పుడు అతనిది తప్పు అని తేలుతుంది. లేకపోతే నిర్దోషి అని తేలితే అతను విడుదలౌతాడు. ఆ మహిళ తప్పిదం ఈ రోజు పట్టుబడింది. అరె, ఏ కారణం లేకుండానే ఎవరైనా చనిపోతారా? ఆ మహిళ తన పాత లెక్కని తేల్చింది. ఆ మహిళ అనుభవించింది కనుక, ఆమెదే తప్పు అని అర్థం చేసుకోవాలి. తర్వాత ఆ డ్రైవరు పట్టుబడితే, అప్పుడు డ్రైవర్ తప్పు. ఈ రోజు ఎవరైతే పట్టుబడ్డారో వాళ్ళే అపరాధి.

మరి కొంతమంది, 'భగవంతుడనేవాడే ఉంటే అలా జరిగేది కాదు. కనుక భగవాన్ అనేవారెవరూ లేరు ఈ ప్రపంచంలో. ఈ మహిళదేం తప్పు? ఈ ప్రపంచంలో భగవంతుడనేవాడు లేనట్లే' అని అంటారు. చూడండి ఈ మనుషులు అలాంటి సారాంశాన్ని బయటకు తీసారు. అరె, ఎందుకలా? భగవంతుడినెందుకు నిందిస్తావు? ఆయనే లేకుండా ఎందుకు చేస్తావు? అరె భాయ్, భగవంతుడే లేకపోతే ఇక ఈ ప్రపంచంలో ఉన్నదెవరు మరి? వీళ్ళంతా ఏమనుకుంటున్నారు? భగవంతుని అధికారమే లేదనుకుంటున్నారా? ఇక మనుషులకు భగవంతుని పట్ల అస్తిత్వమే లేకుండా పోతుంది. అరె, అలా కాదు. ఈ లెక్కలే అన్నీ నడుస్తున్నాయి. ఇది ఒక జన్మ విషయం కాదు. ఈ రోజు ఆ మహిళ తప్పిదం బయటపడింది కనుకనే ఆమెకు అనుభవించవలసివచ్చింది. ఇదంతా న్యాయమే. ఆ యువతి నలిగిపోయింది న్యాయమే. అంటే ఈ జగత్తు అంతా నియమబద్ధంగా ఉంది. సంక్షిప్తంగా చెప్పుకోవలసింది ఇంతే.

డ్రైవర్ తప్పు ఉన్నట్లయితే అతనికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడుతుంది. ఎంత అంటే, ఆ డ్రైవర్‌ని అక్కడే నిలబెట్టి అక్కడికక్కడే కాల్చిపడేసుండేవారు. కానీ అలా చెయ్యమని ప్రభుత్వం కూడా చెప్పదు. ఎందుకంటే ఎవరినీ చంపలేరు.

నిజానికి అతను నేరస్తుడు కాడు. అతను ఒక కొత్త తప్పును పెంచుకున్నాడు. ఆ తప్పు అతను అనుభవించినప్పుడు. కానీ అతను మీ తప్పునుంచి మీకు ముక్తి కలిగించాడు. మీరు పాపం నుంచి విముక్తులయ్యారు. అతనికి పాపం అంటుకుంది. అందుకే నేను, పాప బంధంలోకి పోకుండా ఉండేందుకు, అతన్ని సద్బుద్ధిని కలిగివుండమని అంటాను.

## యాక్సిడెంటుకి అర్థమైతే....

ఈ కలియుగంలో యాక్సిడెంట్ (దుర్ఘటన), ఇన్సిడెంట్ (ఘటన) ఎలాంటివంటే, మనిషి ద్వంద్వంలో పడతాడు. యాక్సిడెంట్ అంటే ఏమిటి? 'టూ మెనీ కాజెస్ అట్ ఎ టైమ్' (ఒకే సమయంలో అసంఖ్యాకమైన కారణాలు). మరి ఇన్సిడెంట్ అంటే ఏమిటి? 'సో మెనీ కాజెస్ అట్ ఎ టైమ్' (ఒకే సమయంలో ఎన్నో కారణాలు). అందుకే 'తన తప్పులకు తానే అనుభవిస్తాడు' అంటాను. ఎదుటి వ్యక్తి పట్టుబడ్డప్పుడు, అతని తప్పు అని అర్థం చేసుకోవాలి.

పట్టుబడ్డవాడినే దొంగ అంటారు. ఇది ఎలా అంటే, ఆఫీసులో ఒక వ్యక్తి పట్టుబడ్డాడంటే అతన్ని దొంగ అంటారు. అంటే, ఆఫీసులో మరెవరు దొంగలు లేరన్నట్లా?

**ప్రశ్నకర్త :** అందరూ ఉన్నారు

**దాదాశ్రీ :** పట్టుబడనంత వరకు దొర. ప్రకృతి న్యాయాన్ని ఎవరూ అర్థమే చేసుకోలేదు. అది ఎంతో చిన్నది, కచ్చితమైనది! అందుకే పరిష్కారం దొరుకుతుంది కదా! షార్ట్‌కట్! (తన తప్పుకి తానే అనుభవిస్తాడు). ఈ ఒక్క మాటను అర్థం చేసుకుంటే, ప్రపంచంలో ఎంతో భారం తగ్గిపోతుంది.

ఏ క్షేత్రంలో ఏ సమయంలో ఎవరైతే అనుభవిస్తారో అతనే అపరాధి అని భగవాన్ న్యాయం అంటుంది. ఇందులో ఎవరినీ, వకీలునైనా అడగవలసిన పనేమీ లేదు. ఎవరిదైనా జేబు కట్ అయితే, కట్ చేసినతనికి ఆనందమే, అతను జిలేబీలు తింటూవుండవచ్చు, హొటల్‌లో టీ, పలహారం తింటుండవచ్చు. సరిగ్గా

అదే సమయంలో ఎవరిదైతే జేబు కట్ అయిందో, అతను అనుభవిస్తుంటాడు. అందుకే అనుభవించేవాడిదే తప్పు. అతను అంతకు ముందు దొంగతనం చేసుంటాడు, అందుకే ఈ రోజు పట్టుబడ్డాడు. అందుకే అతను దొంగ, జేబు కట్ చేసినవాడు పట్టుబడ్డప్పుడు అప్పుడు అతను దొంగ అని పిలవబడతాడు.

నేను ఎప్పుడూ మీ తప్పులెంచే ప్రయత్నం చేయను. ఈ జగత్తులో అంతా ఎదుటివారిలో తప్పులు ఎంచుతుంటారు. అనుభవిస్తున్నది తనైతే తప్పు ఎదుటి వ్యక్తిలో చూస్తారు. కానీ దాని వలన తప్పు రెట్టింపు అవుతుంది, వ్యవహారం కూడా చెడిపోతుంటుంది. ఈ మాట అర్థం చేసుకుంటే చిక్కులు తగ్గిపోతుంటాయి.

## మోర్బీలో వరదలు, ఏమిటి కారణం?

మోర్బీ పట్నంలో వరదలు వచ్చి ఏదైతే జరిగిందో అదంతా ఎవరు చేసారు? శోధించండి కాస్త! ఎవరు చేసారది?

అందుకే నేను రాసింది ఒకే మాట, ఈ ప్రపంచంలో తప్పు ఎవరిది? స్వయంగా అర్థం చేసుకోవాలంటే ఒకే మాటని రెండు రకాలుగా అర్థం చేసుకోవాలి. అనుభవిస్తున్నవారి కోసం 'తన తప్పులకు తానే అనుభవిస్తాడు' అన్నది అర్థం చేసుకోవాలి. చూసేవారికి, 'నేను అతనికి సహాయం చేయలేకపోయాను, సహాయం చేయవలసిందే' అని చూడాలి.

ఈ జగత్తులో నియమం ఎలాంటిదంటే, కంటికి కనిపించినదాన్నే తప్పు అని అంటాము. కానీ ప్రకృతి నియమం ప్రకారం, అనుభవించేవారిదే తప్పు.

## ప్రభావం పడినట్లయితే అది జ్ఞానమా లేక బుద్ధి వలనా?

**ప్రశ్నకర్త:** వార్తాపత్రికలలో, ఔరంగాబాద్‌లో ఇలా అయింది, మొర్బీలో అలా అయింది అన్న వార్తలను చదివినప్పుడు దాని ప్రభావం మన మీద పడుతుంది. అవి చదివిన తర్వాత ఏ ప్రభావమూ పడకపోతే దాన్ని జడత్వం అనవచ్చా?

**దాదాశ్రీ:** ప్రభావం పడకపోవటాన్నే జ్ఞానం అంటారు.

**ప్రశ్నకర్త :** ప్రభావం పడితే దాన్నేమంటారు?

**దాదాశ్రీ :** అది బుద్ధి అనబడుతుంది. అంటే ప్రాపంచకం. బుద్ధి వలన ఇమోషనల్ అయిపోతారు, కానీ ఏమీ చెయ్యరు.

ఇక్కడ యుద్ధం జరిగినప్పుడు పాకిస్తాన్ వాళ్ళు బాంబులు వెయ్యటానికి వస్తారు. ఈ వార్త చదివిన తర్వాత బాంబు అక్కడ పడితే గాభరా ఇక్కడ కలుగుతుంది. అలా ఆ ప్రభావాన్నంతా కలిగించేది బుద్ధి. బుద్ధితోనే ప్రపంచం నడుస్తోంది. జ్ఞానం ప్రభావానికి లోనవదు. వార్త చదివినప్పటికీ కూడా ఏ ప్రభావం లేకుండా ఉంటుంది. ప్రభావం లేకపోవటం అంటే మనలని ఏదీ తాకకపోవటం. మనం చెయ్యవలసిందంతా తెలుసుకోవటం, చూడటం మాత్రమే.

ఈ వార్తాపత్రికను ఏం చెయ్యాలి? తెలుసుకోవటం, చూడటం మాత్రమే అంతే! తెలుసుకోవటం అంటే, ఏ విషయంలోనైతే వివరణను విస్తృతంగా ఇవ్వటం జరుగుతుందో అప్పుడు దానిని తెలుసుకోవటం అనబడుతుంది. వివరణ విస్తృతంగా లేకపోతే దాన్ని చూడటం అనబడుతుంది. అందులో దోషం ఎవరిదీ లేదు.

**ప్రశ్నకర్త :** కాల దోషమైతే ఉంది కదా?

**దాదాశ్రీ :** కాలానిది కూడా ఏమిటి దోషం? ఎవరి తప్పుకి వారు అనుభవిస్తున్నారు. కాలమైతే మారుతూవుంటుంది కదా! కాలం బాగున్నప్పుడు మనం లేమా? ఇరవై నాలుగు తీర్థంకరులున్నారు కదా, అప్పుడు మనం లేమా?

**ప్రశ్నకర్త :** ఉన్నాం.

**దాదాశ్రీ :** మరి. ఆ సమయంలో మనం చట్నీ తినటంలో నిమగ్నమై వున్నాం. అందులో కాలం ఏం చేస్తుంది పాపం? కాలం తనంతట తాను నడుస్తూనే వుంటుంది కదా! పగలు ఏ పనీ చెయ్యకపోయినప్పటికీ, రాత్రి వచ్చి తీరుతుంది కదా?

**ప్రశ్నకర్త :** ఔను.

**దాదాశ్రీ :** మరి రాత్రి 2 గంటలకు శనగలు తీసుకుని రమ్మని పంపితే, రెట్టింపు ధరకైనా ఎవరైనా అమ్ముతారా?

## మనుష్యులకు ఇదంతా వ్యతిరేకంగా ఉన్న న్యాయం అనిపిస్తుంది

సైకిల్ మీద పోతున్న ఒకతను, తన రైట్ వే లో(సరైన వైపునే) ఉన్నాడు, ఒక స్కూటర్ మీద పోతున్నతను ఎదురుగా రాంగ్‌వే లో (తప్పు వైపు) వచ్చాడు, సైకిల్ మీద పోతున్నతని కాలు విరగగొట్టాడు. ఇప్పుడు అనుభవించేదెవరు?

**ప్రశ్నకర్త :** కాలు విరిగిన సైకిల్ మీద పోతున్నతను.

**దాదాశ్రీ :** ఔను. వీరిద్దరిలో ఈ రోజు ఎవరికి అనుభవించవలసి వస్తోంది? అంటే కాలు విరిగినతను అని అంటారు. ఈ రోజు అతన్ని ఆ స్కూటర్ నడిపే అతని నిమిత్తంగా అంతకు ముందు లెక్క తీరిపోయింది. స్కూటరతనికి ఇప్పుడు ఎటువంటి బాధా లేదు. అతను పట్టుబడ్డప్పుడు అతని తప్పుని తేలుతుంది. కనుక, ఎవరైతే అనుభవిస్తున్నారో వాళ్ళదే తప్పు.

**ప్రశ్నకర్త :** దెబ్బ తగిలిన మనిషి తప్పేమిటి?

**దాదాశ్రీ :** అతని తప్పు అతని పూర్వపు లెక్క. దాన్ని ఈ రోజు తీర్చుకుంటున్నాడు. ఖాతా లెక్కలో ఏమీ లేకుండా ఎవరికీ ఎటువంటి బాధనేది కలుగజాలదు. లెక్క పూర్తవలేదు కనుకనే బాధ కలుగుతుంది. ఇప్పుడు అతని లెక్క బయటికి వచ్చింది కనుక అతను పట్టుబడ్డాడు. లేకపోతే ఇంత పెద్ద ప్రపంచంలో వేరే ఎవరూ ఎందుకు పట్టుబడలేదు. (ఒకవేళ అంటే) మీరు ఎందుకు భయమే లేకుండా తిరుగుతారు అంటే, 'నా లెక్క తీరేటప్పుడు తీరుతుంది, లెక్కలో ఏమీ లేకపోతే జరిగేది ఏముంటుంది?' అంటాను. లోకంలో అలా అంటారు కదా?

**ప్రశ్నకర్త :** అనుభవించవలసిన రాకుండా ఉండే ఉపాయమేమిటి?

**దాదాశ్రీ:** మోక్షానికి పోవాలి. ఎవరికీ కించిత్ మాత్రమైనా దుఃఖాన్ని కలిగించగూడదు. ఒకవేళ ఎవరైనా దుఃఖం కలిగిస్తే, దాన్ని మనం జమ చేసుకున్నట్లయితే, మన బైఖాతా సాఫ్ అవుతుంది. ఎవరికీ కొత్తగా ఏమీ ఇవ్వవద్దు, కొత్త వ్యాపారం మొదలుపెట్టవద్దు, పాత బాకీలను తీర్చేయాలి. అప్పుడు లెక్కంతా సరిపోతుంది.

**ప్రశ్నకర్త:** అయితే ఎవరి కాలు విరిగిందో, అది అనుభవిస్తున్నవారు, ఇది నా తప్పే అనుకుని, స్కూటర్ అతనికి విరుద్ధంగా ఏమీ చెయ్యకుండా ఉండాలా?

**దాదాశ్రీ :** ఏమీ చెయ్యవద్దనటం లేదు. నేను చెప్పేదేమిటంటే, మానసిక పరిణామాన్ని మార్చుకోవద్దు. వ్యవహారికంగా ఏదైతే జరుగుతుందో, దాన్ని జరగనీయాలి. కానీ మానసికంగా రాగద్వేషాలు పెట్టుకోవద్దు. 'ఇది నా తప్పు' అనే అవగాహన వచ్చినట్లయితే, ఆ మనిషికి రాగద్వేషాలు ఉండవు.

వ్యవహారికంగా పేరు రాయమని పోలీసులు చెప్పినట్లయితే మీరు రాయాలి. వ్యవహారమంతా పూర్తి చేయాలి కాని నాటకీయంగా, డ్రామాటిక్‌గా, రాగద్వేషాలు లేకుండా. 'ఇది నా తప్పే' అన్న అవగాహన వచ్చిన తర్వాత ఇక ఆ స్కూటరతని తప్పేముంటుంది? ఈ జగత్తంతా కళ్ళు తెరిచి చూస్తోంది కనుక, దానికి సాక్ష్యాధారాలను ఇవ్వవలసివుంటుంది. కానీ స్కూటరతని పట్ల మనం రాగద్వేషాలను పెట్టుకోగూడదు. ఎందుకంటే, అతని తప్పు లేనే లేదు కనుక. 'అతని తప్పే' అని ఆరోపణ చేస్తే, మీ దృష్టిలో అది అన్యాయంగా కనిపిస్తుంది. కానీ వాస్తవానికి మీ దృష్టిలో తేడా రాబట్టే అన్యాయంగా కనిపిస్తుంది.

**ప్రశ్నకర్త:** ఔను.

**దాదాశ్రీ:** ఎవరైనా మీకు దుఃఖాన్ని కలిగిస్తున్నట్లయితే, అది అతని తప్పు కాదు. కానీ మీరు బాధని అనుభవిస్తున్నట్లయితే, అది మీ తప్పే. ఇది ప్రకృతి న్యాయం. జగత్తులోని న్యాయం ఎలా ఉంది? ఎవరైతే దుఃఖాన్ని కలిగించారో, వాళ్ళదే తప్పు.

ఈ సూక్ష్మాన్ని తెలుసుకుంటే అంతా స్పష్టమౌతుంది కదా, అప్పుడు ఆ వ్యక్తికి సమాధానం దొరుకుతుంది.

## కర్మల నుంచి విముక్తి కలిగించినవాడు ఉపకారం చేసినవాడు

కోడలు మనసులో, 'నా అత్త నన్ను కష్టాలు పెడుతోంది' అన్న భావన ఏర్పడుతుంది. ఈ విషయం ఆమెకి రాత్రింబవళ్ళు గుర్తుంటుంది కదా లేకపోతే మర్చిపోతుందా?

**ప్రశ్నకర్త:** గుర్తుంటుంది.

**దాదాశ్రీ:** రాత్రింబవళ్ళు గుర్తుంటుంది. అందువలన దాని ప్రభావం శరీరం మీద కూడా పడుతుంది. అందువలన ఆమెకి మరేమీ మంచి కనిపించదు. అందువలన నేను ఆమెకు ఇలా నచ్చచెప్తాను, ఈమెకి మంచి అత్త దొరికింది, ఈమెకి కూడా మంచి అత్తే వచ్చింది, మరి నీకెందుకు అలాంటి అత్త వచ్చింది? ఇది నీ పూర్వజన్మలోని లెక్క. దాన్ని చెల్లించేయి. ఆమె సుఖంగా ఉండేందుకు, ఆమెకి ఎలా చెల్లించాలి అన్నది కూడా నేను చెప్తాను. ఎందుకంటే, దోషి వాళ్ళ అత్త కాదు.  ఎవరైతే అనుభవిస్తారో వాళ్ళదే తప్పు. అంటే ఎదుటివారి తప్పు కాదు.

లోకంలో దోషం ఎవరిదీ లేదు. దోషం చూపించేవారిదే దోషం. జగత్తులో దోషి ఎవరూ లేనేలేరు. అందరికీ, వారి వారి కర్మ ఫలితంగానే అంతా జరుగుతోంది. అందరూ అనుభవిస్తున్నారు. అది ఈ రోజు చేసిన తప్పుకి కాదు. పూర్వజన్మ కర్మల ఫలితంగానే అంతా జరుగుతూవుంది. ఈ రోజు ఆమెకి పశ్చాత్తాపం కలుగుతున్నదేమో కాని, కాంట్రాక్ట్ జరిగిపోయింది. ఇక ఇప్పుడేం చేయగలం? దాన్ని పూర్తి చెయ్యకుండా వేరే దారి లేదు.

ఈ ప్రపంచంలో ఎవరిదైనా తప్పు వెతికి పట్టుకోవాలంటే, 'ఎవరైతే అనుభవిస్తున్నారో, వాళ్ళదే తప్పు'. కోడలు అత్తని కష్టాలుపెట్టినా, లేక అత్త

కోడలిని కష్టపెట్టినా, అందులో అనుభవిస్తున్నది ఎవరు? అత్తయితే ఆమెదే తప్పు. ఒకవేళ అత్త కోడలిని వేధిస్తుంటే, కోడలు అర్థం చేసుకోవలసింది ఇంతే, 'ఇది నా తప్పు' అని. దాదాజీ జ్ఞానం ప్రకారం అర్థం చేసుకోవలసింది, 'నా తప్పేదో ఉండివుంటుంది. అందుకే ఆమె నన్ను తిడుతోంది' అని. అంటే, అత్త తప్పుని ఎంచగూడదు. అత్త తప్పులెంచితే ఇంకా ఎక్కువ చిక్కుల్లో పడతారు, కాంప్లెక్స్ అయిపోతుంటుంది. అత్తని కోడలు కష్టపెడుతున్నట్లయితే, అత్త దాదాజీ జ్ఞానం ప్రకారం, ఎవరైతే అనుభవిస్తున్నారో వాళ్ళదే తప్పు అని అర్థం చేసుకోవాలి, ఆ లెక్కలను తీర్చేసుకోవాలి.

అత్త కోడలితో దెబ్బలాట పెట్టుకున్నా కూడా కోడలు హాయిగా ఉన్నదంటే, అత్తకే అనుభవించవలసివస్తే, అప్పుడు తప్పు అత్తదే. తోటి కోడలిని ఏదో అని మీరే బాధపడాల్సివస్తే తప్పు మీదే. ఆమెనేమీ అనకుండానే ఆమె మీకు వ్యతిరేకమైతే అది పూర్వ జన్మ బాకీయే, దాన్ని చెల్లించేసారు. మీరు మళ్ళీ ఆ తప్పు చేయకండి. లేకపోతే మళ్ళీ అనుభవించవలసివుంటుంది. అందువలన విడుదలవాలంటే తీపి చేదు ఎలాంటివి (తిట్లు) వినాల్సివచ్చినా, వాటిని జమ చేసుకోండి. బాకీ తీరిపోతుంది. ఈ జగత్తులో బాకీ లేకపోతే కళ్ళు కళ్ళు కూడా కలవవు. ఇక మిగతావన్నీ ఏ లెక్కా బాకీ లేకుండానే జరిగిపోతాయా? మీరు ఎంతెంత ఎవరెవరికి ఇచ్చివుంటారో, అంతంత మీకు వెనక్కి వస్తుంది. ఇక మీరు సంతోషంగా వాటిని జమకట్టుకోండి, 'హమ్మయ్య! నా లెక్క పూర్తయింది కదా' అనుకుంటూ. లేదూ తప్పు చేస్తే మరోసారి అనుభవించవలసి వస్తుంది.

'తన తప్పుకే తాను అనుభవిస్తాడు' అనే సూత్రాన్ని నేను వెల్లడిచేసాను. దీన్ని చాల చక్కని ఆవిష్కరణ అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటిస్తారందరూ.

## గేర్ లో వేలు ఇరుక్కుందంటే ఎవరిది తప్పు?

చేదు అనుభవాన్ని పొందేవారే కర్తలు. కర్తయే వికల్పం. స్వయంగా తయారుచేసుకున్న మెషీనరీలోని గేర్ వీల్‌లో మీ వేలు పడిందంటే, ఆ సమయంలో మీరు ఆ మెషీన్‌తో లక్షసార్లు, 'భాయ్ ఇది నా వేలు, నేనే నిన్ను తయారుచేసాను

కదా!' అన్నా కూడా గేర్ వీల్ మీ వేలుని వదిలిపెడుతుందా? వదలదు. అది మీ విషయంలో, 'భాయ్ ఇందులో నా తప్పేముంది? నువ్వు అనుభవిస్తున్నావు కనుక నీదే తప్పు' అనుకుంటుంది. అలాగే బయట కూడా అంతా మెషినరీయే. మనుషులంతా గేర్‌లు మాత్రమే. గేర్ అనేది లేకపోతే ముంబై మొత్తంలో ఏ భార్యా, తన భర్తకు బాధ కలిగించదు, ఏ భర్త తన భార్యని బాధలు పెట్టడు. మీరు మీ కుటుంబ సభ్యులందరినీ సుఖపెట్టాలనే అనుకుంటారు కానీ అలా జరగదు. పిల్లలు, భార్య, భర్త అందరూ మెషీనరీలు మాత్రమే, గేర్‌లు మాత్రమే.

## పర్వతాన్ని రాయితో కొడతారా ఏమిటి?

**ప్రశ్నకర్త :** ఎవరైనా మనల్ని రాయితో కొడితే, దానివలన మనకి దెబ్బ తగిలితే ఇంకా ఎక్కువ ఉద్వేగానికి లోనౌతాము.

**దాదాశ్రీ :** దెబ్బ తగిలితే ఉద్వేగం కలుగుతుందా లేదా? కానీ పర్వతం మీది నుంచి ఒక రాయి దొర్లుతూ దొర్లుతూ వచ్చి మీ తల మీద పడి రక్తం కారితే?

**ప్రశ్నకర్త :** అటువంటి పరిస్థితులలో అదంతా మన కర్మ వశాన మనకి దెబ్బ తగలాల్సివుంది, కనుకనే తగిలింది అనుకుంటాము.

**దాదాశ్రీ :** ఏమిటి పర్వతాన్ని తిట్టరా? దాని మీద కోపం ప్రదర్శించరా?

**ప్రశ్నకర్త :** అందులో కోపం తెచ్చుకునేదేముంటుంది? ఎందుకంటే అది ఎవరైతే చేసారో అతన్ని మనం గుర్తించం కదా.

**దాదాశ్రీ :** అక్కడ ఎందుకంత తెలివితేటలు వచ్చేస్తాయి? సహజంగానే ఆ తెలివి వచ్చేస్తుంది కదా, రాదా? అలాగే వీళ్ళంతా పర్వతాలే. రాళ్ళు విసరటం, తిట్లు తిట్టటం, దొంగిలించటం చేసేవారంతా పర్వతాలలాంటివాళ్ళే, చైతన్యం కలవారు కారు. ఇది అర్థమైతే పని జరిగిపోతుంది.

ఎవరైనా అపరాధిగా కనిపించారంటే అది కేవలం మీ లోపలే ఉన్న శత్రువులు– క్రోధం, మానం, మాయ, లోభం, అవే అలా చూసేటట్లు చేస్తాయి.

మీ దృష్టికి వాళ్ళు నేరస్తులుగా కనిపించరు కాని, క్రోధం, మానం, మాయ, లోభం అలా చూపిస్తాయి. ఎవరిలోనైతే క్రోధం, మానం, మాయ, లోభం ఉండవో, వాళ్ళకి తప్పులు చేసినవాళ్ళని చూపించేవాళ్ళుండరు, వాళ్ళకి తప్పు చేసిన వాళ్ళు కనిపించరు. వాస్తవానికి తప్పు చేసేవాళ్ళెవరూ ఉండరు. ఈ లోపలికి చేరిన క్రోధం, మానం, మాయ, లోభం, దానితోపాటు 'నేను చందూభాయ్‌ని' అనే నమ్మకం వలననే అదంతా. 'నేను చందూభాయ్‌ని' అనే నమ్మకం పోతే, క్రోధం, మానం, మాయ, లోభం కూడా పోతాయి. అయినా అలా ఇల్లు ఖాళీ చేయించటానికి కాస్త సమయం పడుతుంది. ఎందుకంటే ఎంతోకాలంగా ఇంట్లో చొరబడివున్నారు కదా!

## ఇవన్నీ సంస్కారుల రీతి రివాజులు

**ప్రశ్నకర్త:** ఒక పక్క దుఃఖపడుతున్నాడు, ఇక అతను తన తప్పిదంతోనే బాధపడతాడు. అక్కడ బాగా తెలివిని చూపించేవాళ్ళు వచ్చి, 'అరె, ఏమైంది, ఏమైంది?' అంటారు. కానీ చెప్పాలంటే, అందులో వాళ్ళకి ఇచ్చిపుచ్చుకునేదేముంది? అతను తనదైన తప్పు వలన బాధని అనుభవిస్తున్నాడు. మీరు అతని దుఃఖాన్ని తీసుకోలేరు.

**దాదాశ్రీ :** అదేమిటంటే, అలా పలకరించటానికి వెళ్ళినవారు, కలవటానికి వెళ్ళినవారు అందరూ ఉన్నత సంస్కార నియమాల ప్రకారం వెళ్తారు. అలా కలవటమంటే ఏమిటి, అక్కడ ఆ మనిషిని పలకరిస్తారు, 'ఎలా ఉన్నావు, ఇప్పుడెలా ఉంది?' అంటూ. అప్పుడతను, 'ఇప్పుడు పరవాలేదు బావుంది' అంటాడు, తన మనసులో, 'ఓహోహో నాకెంత విలువుంది! నన్ను కలవటానికి ఎంతమంది వస్తున్నారు!' అనుకుంటాడు. దానితో అతను తన బాధని మర్చిపోతాడు.

## గుణకారం, భాగహారం

కూడికలు, తీసివేతలు, ఈ రెండూ నేచరుల్ అడ్జస్ట్‌మెంట్స్. కాని గుణకార భాగహారాలను మనిషి తన బుద్ధితో చేస్తుంటాడు. అంటే, రాత్రి పడుకునే ముందు, ఈ ప్లాట్ చాల ఎక్కువ ఖర్చు అవుతూవుంది కనుక అక్కడ చౌకగా ఉన్నచోట

తీసుకుంటాను అనుకుంటూ లోపల గుణకారాలు చేసుకుంటూవుంటాడు. అంటే సుఖాన్ని గుణించుకుంటూవుంటాడు, దుఖంలో భాగహారం. అతను సుఖాన్ని గుణించుకుంటూపోతాడు కనుక, భయంకరమైన దుఃఖం ప్రాప్తిస్తుంటుంది. కానీ దుఃఖంలో భాగహారం చేసినప్పటికీ దుఃఖం తగ్గదు. సుఖాన్ని గుణించుకుంటూ పోతారా లేదా? 'ఇలా అయితే బావుంటుంది, అలా అయితే బావుంటుంది' అనుకుంటూవుంటారా లేదా? అది ప్లస్ మైనస్ అవుతుంటుంది. ఇది నేచురల్ అడ్జస్ట్‌మెంట్. ఒకవేళ రెండు వందల రూపాయలను పోగొట్టుకుంటే, లేక వ్యాపారంలో ఐదు వేల రూపాయల నష్టం వాటిల్లితే, అది నేచురల్ అడ్జస్ట్‌మెంటు. ఎవరైనా జేబు కత్తిరించి రెండువేల రూపాయలు తీసుకుంటే, అది కూడా నేచురల్ అడ్జస్ట్‌మెంటే. 'తన తప్పుకి తాను అనుభవించాడు'. దీన్ని నేను జ్ఞానంలో చూసి గ్యారెంటీగా చెప్తుంటాను.

**ప్రశ్నకర్త:** సుఖాన్ని గుణించుకుంటూపోతారు అంటారు కదా, అందులో తప్పేముంది?

**దాదాశ్రీ:** గుణించాలంటే దుఃఖాన్ని గుణించుకోండి. సుఖానికి చేస్తే పెద్ద కష్టంలో పడతావు. గుణించాలనే సరదాయే ఉంటే దుఃఖానికి చేయండి ఇలా, 'నేను ఎవరినైనా ఒక చెంప దెబ్బ కొడితే అతను నాకు రెండు దెబ్బలు వేసాడు, అది చాల మంచిదయింది. ఇంకెవరైనా చెంపదెబ్బ వేసేవాడు దొరికితే ఇంకా మంచిది'. దీనితో మన జ్ఞానం పెరుగుతూపోతుంది. దుఃఖాన్ని గుణించు కోవటం మీకు రుచించకపోతే పోనీండి కానీ, సుఖాన్ని గుణించుకోనేవద్దు.

## ప్రభువుకి నేరం చేసినవాడు అవటం

'ఎవరి తప్పులకు వారే అనుభవిస్తారు' అన్నది భగవాన్ భాష. ఇక్కడ ఎవరైతే దొంగతనం చేసారో, అతన్నే నేరస్తుడని అంటారు. కోర్టు కూడా దొంగతనం చేసినవాడినే నేరస్తునిగా పరిగణిస్తుంది.

అంటే, బయట జరిగే తప్పుని నిరోధించటానికి మనుషులు లోపలి తప్పుకి ఒడిగడుతున్నారు. దీనివలన భగవంతునికి నేరం చేసినవారౌతారు.

అటువంటి తప్పులను చేస్తున్నారు. అరె, భగవంతుని పట్ల నేరస్తులవకండి. ఇక్కడేమైనా తప్పు చేస్తే ఏమీ పరవాలేదు. రెండు నెలలు జైలు శిక్ష అనుభవించి వస్తావేమో. కానీ భగవంతునిపట్ల నేరం చెయ్యకండి. అర్థమౌతోందా మీకు? ఈ సూక్ష్మం మీకు అర్థమైతే మీ పని నెరవేరినట్లే. ఈ 'ఎవరి తప్పులకు తానే అనుభవిస్తాడు' అనే సూత్రం చాలమందికి అర్థమైంది. వీళ్ళంతా అలాంటిలాంటివాళ్ళు కారు. ఆలోచనాపరులు! అత్తగారిని కోడలు వేధిస్తూవున్నట్లయితే, అత్త 'ఎవరి తప్పులకు తానే అనుభవిస్తాడు' అనే ఈ సూత్రాన్ని వినివున్నట్లయితే, కోడలు మాటిమాటికీ వేధిస్తున్నట్లయితే ఆమె అర్థం చేసుకుంటుంది, నావలన తప్పు జరిగివుంటుంది కనుకనే నన్ను బాధిస్తోంది అని! దానితో ఆమెకి నివృత్తి కలుగుతుంది. లేకపోతే నివృత్తి ఉండక వైర బంధం పెరుగుతూనే ఉంటుంది.

## అర్థమవటం కష్టమే కాని ఇది వాస్తవం

వేరెవరి తప్పు లేదు. తప్పంతా నాదే. నా తప్పు వలనే ఇదంతా జరుగుతోంది. దీనంతటికీ మూలం ఏమిటి? అదే, 'నా సొంత తప్పిదం.'

**ప్రశ్నకర్త :** ఆలస్యంగా జరిగినప్పటికీ, అర్థమైతే అవుతోంది.

**దాదాశ్రీ :** ఆలస్యంగా అర్థమైతే అది చాల మంచిది. ఒక పక్క శరీరం శిథిలమౌతుంటే మరో పక్క అవగాహన పెరుగుతుండటం అనేది ఎంత అద్భుతమైన విషయం! అయితే, ఒకవేళ శరీరం ధృఢంగా ఉన్నప్పుడే అవగాహన వస్తే?

'ఎవరి తప్పులకు వారే అనుభవిస్తారు' అనే సూత్రాన్ని ఇచ్చాను కదా. అది సర్వ శాస్త్రాల సారం. మీరు ముంబైకి వెళ్ళి చూస్తే అక్కడ వేలాది మంది ఇళ్ళల్లో, పెద్ద పెద్ద అక్షరాలలో, 'ఎవరి తప్పులకు వారే అనుభవిస్తారు' అనే ఈ సూత్రం రాసి కనిపిస్తుంది. ఎప్పుడైనా గ్లాసు పగిలిపోతే, పిల్లలు ఎదురుగా పెద్దవాళ్ళని చూస్తూ, 'మమ్మీ తప్పు నీదే' అంటారు. ఔను. పిల్లలు కూడా అర్థం చేసుకున్నారు. మమ్మీతో, 'మీరు ముఖం మాడ్చుకునివున్నారు. ఇది మీ తప్పు' అని అంటారు. మజ్జిగ పులుసులో ఉప్పు ఎక్కువైందనుకోండి, ఎవరి ముఖం

విసుగ్గా మారింది? అది అప్పుడు అతని తప్పన్నమాట. పప్పు కింద ఒలికిపోతే చూడండి, ఎవరి ముఖం చికాకుగా మారిపోయిందో. వాళ్ళదే తప్పు. కూరలో కారం ఎక్కువైతే చూడండి ఎవరి ముఖం చికాకుగా మారిపోయిందో. వాళ్ళ తప్పన్నమాట. తప్పెవరిది? 'ఎవరు అనుభవిస్తున్నారో వారిదే తప్పు'.

ఎదుటివారు ముఖం కోపంగా మాడిపోయి మీకు కనిపిస్తే అది మీ తప్పు. అప్పుడు శుద్ధాత్మను గుర్తుచేసుకుని, ఆయనను సంబోధిస్తూ క్షమాపణ కోరుకోండి. అప్పుడు ఋణానుబంధం నుంచి విముక్తి కలుగుతుంది.

వైఫ్ మీ కళ్ళల్లో మందు వేసినపుడు మీ కళ్ళు మండితే అది మీ తప్పు. వీతరాగులు ఏమంటారంటే, ఎవరు సహిస్తున్నారో వాళ్ళదే తప్పు అని. కాకపోతే వీళ్ళంతా నిమిత్తులను దండించటానికి పరుగెత్తుతారు.

మీ తప్పుల వలనే మీరు దెబ్బతింటున్నారు. రాయి విసిరినతని తప్పేమీ లేదు. ఆ రాయి ఎవరికి తగిలిందో వాళ్ళదే తప్పు. మీ సన్నిహితులు, పిల్లల తప్పులు లేక దుష్కృత్యాలు ఎన్ని ఉన్నా, వాటి ప్రభావం మీమీద పడకుండా ఉన్నంతసేపు మీ తప్పేమీ ఉండదు కానీ, మీ మీద వాటి ప్రభావం పడితే మాత్రం తప్పు మీదే. అలా నిశ్చయంగా అర్థం చేసుకోండి.

## బాకీని జమకట్టుకోవటంలో కొత్త విధానం

ఇద్దరు మనుషులు (చందూభాయ్, లక్ష్మీచంద్) కలిసారు. చందూభాయ్ లక్ష్మచంద్ మీద, 'మీరు నా పట్ల చాల తప్పుచేసారు' అని ఆరోపణ చేస్తాడు. ఇక లక్ష్మీచంద్‌కి రాత్రంతా నిద్రపట్టదు. కానీ అతను (చందూభాయ్) హాయిగా నిద్రపోతాడు. కనుక తప్పు లక్ష్మీచంద్‌దే. కానీ దాదాజీ సూత్రమైన 'తన తప్పులకే తాను అనుభవిస్తాడు' అతనికి గుర్తుకొస్తే, లక్ష్మీచంద్ కూడా హాయిగా నిద్రపోగలుగుతాడు. లేకపోతే అతన్ని తిట్టుకుంటూవుంటాడు.

మీరు ఎవరికైనా డబ్బులు అప్పుగా ఇచ్చి, అతను ఆరు నెలల వరకు కూడా ఆ డబ్బు తిరిగివ్వకపోతే? అరె, అప్పు ఎవరిచ్చారు? మీ అహంకారం.

అదే మిమ్మల్ని ప్రోత్సహించింది, మీరు దయాళువైపోయి డబ్బులిచ్చేసారు. కనుక ఇప్పుడు అతని ఖాతాలో జమకట్టేసి, అహంకారం ఖాతాలో అప్పు రాసుకో.

## అలా వేరుచెయ్యి

ఎవరిది ఎక్కువ తప్పుంటే అతనే ఈ ప్రపంచంలో దెబ్బతింటాడు. ఎవరు దెబ్బతింటున్నారు అన్నది చూడాలి. ఎవరైతే దెబ్బతింటారో వాళ్ళే దోషులు.

ఎంత అనుభవిస్తే, దాన్నిబట్టి ఎంత తప్పు చేసివుంటారన్న లెక్క తేలుతుంది. ఇంట్లో పదిమంది కుటుంబసభ్యులుంటే, అందులో ఇద్దరికి అసలు ఆలోచనే ఉండదు ఇల్లు ఎలా గడుస్తున్నదా అని. ఇద్దరేమో ఇంటి కోసం ఏమైనా తమవంతు చేయాలా అని ఆలోచిస్తారు. ఇద్దరు ముగ్గురు సహాయపడతారు. ఒక్కడైతే రోజంతా, ఇల్లు ఎలా గడపాలా అన్న చింతలోనే గడుపుతుంటాడు. ఇద్దరైతే హాయిగా నిద్రపోతుంటారు. ఇప్పుడు మరి తప్పు ఎవరిది? భాయ్, తనదే తాను అనుభవిస్తున్నతనిది. చింతిస్తున్నతనదే. హాయిగా నిద్రపోతున్నవాడిదేమీ లేదు.

తప్పెవరిది? అంటే ఎవరు అనుభవిస్తున్నారో వారిది అంటాను. వాళ్ళెవరో తెలుసుకో. నౌకరు చేతిలోంచి పది గ్లాసులు పగిలిపోతే, దాని ప్రభావం ఇంట్లో వాళ్ళ మీద పడుతుందా లేదా? ఇక ఇంట్లో ఉన్నవాళ్ళలో చిన్న పిల్లలకైతే ఏ బాధా ఉండదు. వాళ్ళ తల్లిదండ్రులు వ్యాకులం చెందుతుంటారు. వాళ్ళలోను అమ్మయితే కాసేపటికి హాయిగా నిద్రపోతుంది. కానీ తండ్రి లెక్కలు కడుతుంటాడు, యాభై రూపాయల నష్టం కలిగింది కదా అని. అతను అలర్ట్ గా ఉంటాడు కనుక ఎక్కువ అనుభవిస్తాడు. అందుకే 'ఎవరి తప్పులకు వారే అనుభవిస్తారు'.

తప్పులను మనం వెతుక్కుంటూ పోవలసిన అవసరమేమీ ఉండదు. పెద్ద పెద్ద జడ్జిలు, వకీళ్ళను కూడా వెతకవలసిన అవసరం లేదు. దానిబదులు ఈ సూత్రాన్నివ్వటం జరిగింది, ఈ థర్మామీటర్‌ని, 'ఎవరి తప్పులకు వారు అనుభవిస్తారు' అని. ఎవరైనా అలా వేరు చేసి చూస్తూ ముందుకు సాగితే, నేరుగా మోక్షానికి చేరుకుంటారు.

## తప్పు డాక్టర్‌దా లేక రోగిదా?

రోగికి డాక్టర్ ఇంజెక్షన్ ఇచ్చేసి ఇంటికి పోయి హాయిగా పడుకుంటాడు. కానీ రోగికి రాత్రంతా ఇంజెక్షన్ నొప్పి ఉంటుంది. ఇందులో తప్పెవరిది? రోగిది! డాక్టర్ ఎప్పుడు అనుభవిస్తాడంటే, అతని తప్పు పట్టుబడ్డప్పుడు.

కూతురు కోసం డాక్టర్‌ని పిలిపిస్తే, అతను చెయిచూస్తే నాడి ఆడటం లేదు. అప్పుడు డాక్టర్ ఏమంటాడు? 'నన్నెందుకు పిలిచారు?' అని. అరె, నువ్వు చెయ్యి వెయ్యగానే నాడి ఆగిపోయింది. అంతకు ముందు నాడి కొట్టుకుంటూనే వుంది. కానీ డాక్టర్ కోప్పడతాడు, తన ఫీజు పది రూపాయలు కూడా తీసుకుపోతాడు. 'అరె కోప్పడటట్టయితే డబ్బులు తీసుకోకు. డబ్బులు తీసుకోదలచుకుంటే వాళ్ళని కోప్పడకు.' కానీ అలా కాదు. ఫీజయితే తీసుకోవలసిందే. అంటే డబ్బులు ఇవ్వవలసివస్తుంది. ఈ జగత్తు అలాంటిది మరి! అందుకే, ఈ కాలంలో న్యాయాన్ని వెతకవద్దు.

**ప్రశ్నకర్త :** నా దగ్గర మందులు తీసుకుని నన్నే తిట్టటం- అలా కూడా జరగవచ్చు కదా.

**దాదాశ్రీ :** ఔను. అలా కూడా జరగవచ్చు. అయినా ఎదుటివారిని దోషిగా భావిస్తే మీరు దోషి అవుతారు. ప్రకృతి అయితే న్యాయమే చేస్తుంటుంది.

ఆపరేషన్ చేస్తున్నప్పుడు రోగి చనిపోతే తప్పు ఎవరిది?

మెత్తటి మట్టిలో బూట్లు వేసుకుని నడిచి జారిపడితే అందులో తప్పు ఎవరిది? భాయ్, నీదే! ఒట్టి కాళ్ళతో నడిస్తే కాలివేళ్ళకి పట్టు ఎక్కువగా ఉంటుంది, కిందపడరు అన్న ఈ జ్ఞానం లేదు. అందులో తప్పు ఎవరిది? మట్టిదా, బూట్లదా లేక మీదా? అనుభవించేవారిదే తప్పు. ఈ మాత్రం పూర్తిగా అర్థమైనా, అది మోక్షానికి తీసుకునిపోతుంది. ఇతరుల తప్పులను వెతికేవారు, చాల తప్పు చేస్తున్నారు. తన తప్పు వలనే తనకి ఒక నిమిత్తుడు ఎదురౌతాడు. సజీవ నిమిత్తుడు ఎదురైనప్పుడు అతని మీదకు దాడికి దిగుతారు కదా, మరి

ఒక ముల్లే గుచ్చుకుందనుకోండి, అప్పుడేం చేస్తారు? నాలుగు రోడ్ల కూడలిలో ఒక ముల్లు పడివుందనుకోండి, వెయ్యి మంది అక్కడి నుంచి నడిచి వెళ్ళినా, ఎవరికీ గుచ్చుకోని ఆ ముల్లు, చందూభాయ్ అక్కడి నుంచి వెళ్తున్నప్పుడు ఆ ముల్లు పక్కకి తిరిగి ఉన్నప్పటికీ అతనికి గుచ్చుకుంటుంది. 'వ్యవస్థితం' మరి ఎలా ఉంటుంది? ఎవరికైతే ముల్లు గుచ్చుకోవాలో వాళ్ళకే గుచ్చుకుంటుంది. సంయోగాలన్నిటినీ ఒక దగ్గరకు చేర్చుతుంది. అందులో నిమిత్తుల దోషం ఏముంటుంది?

ఎవరైనా ఒక వ్యక్తి మందు చిలకరించి దగ్గు వచ్చేటట్టుగా చేస్తే, అందుకు గొడవ జరుగుతుంది. అదే మిరపకాయల ఘాటు వలన దగ్గు వస్తే అప్పుడెలాంటి గొడవ జరుగుతుంది? ఎవరు పట్టుబడతారో వాళ్ళతోనే మనం దెబ్బలాటకు దిగుతాం. నిమిత్తుల మీదనే దాడిచేస్తాం. కానీ, చేసేవాడు ఎవడు, ఎవరి వలన ఇదంతా జరుగుతూవుంది అన్న అసలు నిజమేమిటో తెలుసుకుంటే ఇక గొడవేముంటుంది? బాణం వేసేవాడిది కాదు తప్పు. ఆ బాణం ఎవరికి తగిలిందో వాళ్ళది తప్పు. బాణం వేసినవాడు పట్టుబడ్డప్పుడు, అప్పుడు అది అతని తప్పు అవుతుంది. ఇప్పుడైతే ఎవరికైతే బాణం తగిలిందో, అతను కదా పట్టుబడ్డాడు. పట్టుబడ్డవాడే మొదటి నేరస్తుడు, రెండవవాడు పట్టుబడ్డప్పుడు, అతని తప్పు అవుతుంది.

## చిన్నపిల్లల తప్పులనే ఎంచుతారు, అందరూ

మీరు చదువుకుంటున్న సమయంలో మీకు ఏమైనా అడ్డంకులు కలిగాయా?

**ప్రశ్నకర్త:** అడ్డంకులయితే కలిగాయి.

**దాదాశ్రీ:** అవి మీ తప్పు వలనే! అందులో ఉపాధ్యాయులు కాని మరెవరి తప్పు లేదు.

**ప్రశ్నకర్త:** విద్యార్థులు అధ్యాపకుల పట్ల తమ ఉద్దండతని చూపిస్తారు. వాళ్ళు ఎప్పుడు బాగుపడతారు?

**దాదాశ్రీ :** ఎవరైతే తమ తప్పుల పరిణామాలను అనుభవిస్తారో, వాళ్ళదే తప్పు. ఈ గురువులు కూడా అలాగే పుట్టారు. కనుకనే శిష్యులు తమ ఉద్దండతను చూపిస్తారు. ఈ పిల్లలు తెలివైనవాళ్ళే కానీ, గురువులు, తల్లిదండ్రులే తెలివితక్కువవాళ్ళు. పెద్దవాళ్ళు తమ పాత అలవాట్లను మానుకోకపోతే, పిల్లలు తమ ఉద్దండతను చూపిస్తారు కదా? తల్లిదండ్రుల ప్రవర్తన వలన, పిల్లలు ఉద్దండులు అవరా మరి? పెద్దవాళ్ళ ప్రవర్తన చెడిపోయింది కనుక పిల్లలు తమ ఉద్దండతను చూపిస్తారు.

## తప్పులకు ప్రతిగా దాదాజీ అవగాహన

'తన తప్పులకే తాను అనుభవిస్తాడు' అనే ఈ సూత్రం మోక్షానికి తీసుకుపోతుంది. 'నేను నా తప్పులను ఎలా వెతికి పట్టుకోవాలి?' అని ఎవరైనా అడిగితే, నేను అతనికి అర్థమయేటట్టు ఇలా చెప్తాను, 'నువ్వు ఎక్కడెక్కడ అనుభవిస్తుంటావు? అదే నీ తప్పు. అలా అనుభవిస్తున్నావంటే, నీ వలన ఏ తప్పు జరిగిందో? దాన్ని వెతికి పట్టుకో! తన తప్పులకు రోజంతా అనుభవిస్తుంటారు కాబట్టి, ఆ తప్పులేమేమిటి అని వెతికి పట్టుకోవలసిందే!

అనుభవించినప్పుడే అర్థమౌతుంది ఇది నా తప్పు అని. ఎప్పుడైనా మనం తప్పు చేస్తే మనకి టెన్షన్ అవుతుంది కదా!

ఎదుటివారి తప్పు మనకి ఎలా అర్థమౌతుంది? ఎదుటివారిలో హోమ్ (ఆత్మ), ఫారిన్ (అనాత్మ) వేరువేరుగా కనిపిస్తాయి. ఎదుటివారి ఫారిన్‌లో తప్పులుండవచ్చు. నేరాలేమైనా జరిగితే నేను ఏమీ అనను. కానీ హోమ్‌లో తప్పులుంటే వాటిని ఖండించవలసివస్తుంది. మోక్షమార్గంలో ఎటువంటి అవరోధాలు ఉండగూడదు.

లోపల చాలా పెద్ద సమూహం ఉంది. అందులో ఎవరు అనుభవిస్తున్నది అన్నది తెలుసుకోవాలి. ఒక్కోసారి అహంకారం అనుభవిస్తుంటుంది. అప్పుడు ఆ తప్పు అహంకారిది అవుతుంది. చాలసార్లు మనస్సు అనుభవిస్తుంటుంది. అప్పుడు ఆ తప్పు మనస్సుది అవుతుంది. ఒక్కోసారి చిత్తం అనుభవిస్తుంటుంది. అప్పుడు

ఆ తప్పు చిత్తానిది అవుతుంది. తన తప్పుల నుంచి తాను వేరుగా ఉండగలిగే విధానమిది. ఇది అర్థం చేసుకోవలసిన మాటే కదా?

## మౌలికంగా తప్పు ఎక్కడుంది?

తప్పెవరిది? అనుభవించేవాడిది. ఏమిటా తప్పు? అప్పుడు, 'నేను చందూభాయ్‌ని' అని భావిస్తున్నారే అదే మీ తప్పు అని చెప్తాను. ఎందుకంటే ఈ జగత్తులో ఎవరూ దోషులు కారు. కాబట్టి అపరాధులు కారు అన్నది నిరూపితం ఔతోంది.

ఇకపోతే, ఈ ప్రపంచంలో ఎవరూ ఏమీ చెయ్యగలిగేవారూ కారు. కానీ పూర్వపు లెక్కలకు బంధించబడ్డారు, అవి వదిలిపెట్టేవి కావు. మోసం చేసింది లెక్కలో బాకీ ఉంటే, ఆ మోసం బాపతు ఫలితాన్ని ఇవ్వక మానదు. కానీ ఇప్పుడు మరోసారి మోసం చెయ్యకండి. ఇప్పుడికి ఆగిపోండి. ఇది అర్థమైనప్పటి నుంచి ఆపేయండి. పూర్వం చేసిన మోసం ఏదైతే ఉందో దాన్నయితే చెల్లించాల్సిందే. కానీ కొత్తవేమీ జరగకుండా చూసుకోండి. బాధ్యత పూర్తిగా మనదే కాని, బాధ్యత భగవంతునిది కాదు. భగవంతుడు ఇందులో చెయ్యి పెట్టడు. కాబట్టి భగవంతుడు కూడా వీటిని క్షమించలేడు. చాలమంది భక్తులు ఇలా అనుకుంటారు, 'నేను పాపం చేస్తున్నాను. కాని భగవంతుడు నన్ను క్షమించేస్తాడు'. భగవంతుని దగ్గర క్షమాపణ లేదు. దయాళువులైన మనుషుల దగ్గర క్షమించటమనేది ఉంటుంది. ఎవరైనా దయాళువులతో, 'అయ్యా, మీ పట్ల నేను చాల తప్పు చేసాను' అంటే అతను వెంటనే క్షమించేస్తాడు.

బాధ కలిగించేవాడు నిమిత్తమాత్రుడు. కానీ, మౌలికంగా తప్పు తనదే. లాభాన్ని చేకూర్చేవారు కూడా నిమిత్తులే. నష్టాన్ని కలిగించేవారు కూడా నిమిత్తులే. కాని అదంతా తన ఖాతాలోనిది కనుకనే అలా జరుగుతుంది. నేను మీకు స్పష్టంగా చెప్పేదేమిటంటే, మీ 'బౌండ్రీ' లో ఎవరికీ కూడా వేలైనా పెట్టగల శక్తి లేదు. కానీ తప్పు మీదైతే ఎవరైనా వేలు పెట్టగలుగుతారు. అరె, లాఠీ కూడా మిమ్మల్ని బెదిరిస్తుంది. నా మీద ముష్టిఘాతం చేసేదెవరు అన్నది 'నేను' గుర్తించాను. అందరూ మీవాళ్ళే. ఎవరూ మీ వ్యవహారాలను చెడగొట్టలేదు. మీ వ్యవహారాలను

మీరే చెడగొట్టుకున్నారు. యు ఆర్ హోల్ అండ్ సోల్ రెస్పాన్సిబుల్ ఫర్ యువర్ వ్యవహార్. (మీ వ్యవహారాలకు మీరే స్వయంగా సంపూర్ణంగా మీదే బాధ్యత).

## న్యాయాధీశులు, కంప్యూటర్‌తో సమానం

తన తప్పులకే తాను అనుభవిస్తాడు అనేది 'గుప్త తత్త్వం'. అక్కడ బుద్ధి అలసిపోయివుంటుంది. మతి జ్ఞానం పనిచేయదు. ఈ విషయం 'జ్ఞాని పురుష్' దగ్గరకు వస్తే తెలుస్తుంది. ఇది 'యదార్థంగా జరుగుతుంది'. ఈ గుప్త తత్త్వాన్ని చాల సూక్ష్మంగా అర్థం చేసుకోవాలి. న్యాయం చేసేవారు చేతన అయినట్లయితే అది పక్షపాతం చూపించవచ్చు. కానీ జగత్తులో న్యాయం చేసేవారు నిశ్చేతనా చేతన, వీతరాగం. లోకం భాషలో దాన్ని అర్థం చేసుకోవాలంటే అది కంప్యూటర్ వంటిది. కంప్యూటర్‌ని ప్రశ్నిస్తే, కంప్యూటర్ తప్పు చేయవచ్చేమో కాని, ప్రకృతి చేసే న్యాయంలో తప్పు అనేదే ఉండదు. ఈ జగత్తులో న్యాయం చేసేది నిశ్చేతనా చేతన, 'వీతరాగం'. 'జ్ఞాని పురుష్' చెప్పే మాట ఒక్కటైనా అర్థం చేసుకుని దాని అర్థాన్ని గ్రహిస్తే, మోక్షానికే వెళ్తారు. ఎవరి మాట? 'జ్ఞాని పురుష్' మాట. ఈ తప్పెవరిది అన్నదానిలో, ఎవరి సలహాలనూ తీసుకోవలసిన అవసరం పడదు. 'అనుభవిస్తున్నవారిదే తప్పంతా'.

ఇది సైన్స్. సంపూర్ణ విజ్ఞానం. ఇందులో ఒక్క అక్షరం కూడా తప్పు లేదు. ఇది విజ్ఞానం, కేవలం విజ్ఞానం. పూర్తి వరల్డ్ కోసం. ఇది కేవలం ఇండియాకే కాదు. ఫారిన్‌లో కూడా అందరికీ వర్తిస్తుంది!

మీకు అలా శుద్ధమైన, నిర్మలమైన న్యాయం కనిపించే చోట, ఇక న్యాయాన్యాయాలను వేరుచేయటానికి ఏముంటుంది? ఇది చాల లోతైన విషయం. అన్ని శాస్త్రాల సారాన్ని తెలియజేస్తున్నాను. 'అక్కడి' జడ్జ్‌మెంట్ (న్యాయం) ఎలా జరుగుతుంది అన్నది ఎగ్జాట్‌గా చెప్తున్నాను. అదే 'తన తప్పులకే తాను అనుభవిస్తాడు' అన్నది. ఈ సూత్రం ఎగ్జాక్ట్‌గా తయారైంది. దాన్ని ఎవరైతే ఉపయోగించుకుంటారో, వారికి శుభం కలుగుతుంది.

**-జై సచ్చిదానంద్**

# శుద్ధాత్మకి ప్రార్థన

హే అంతర్యామీ పరమాత్మా! నీవు నాలో ఉన్నవిధంగానే జీవులందరిలో విరాజమానమై వున్నావు. నీ యొక్క దివ్య స్వరూపమే నా నిజ స్వరూపము. నా నిజ స్వరూపము పవిత్ర ఆత్మ.

హే శుద్ధాత్మ భగవాన్! నేను నీకు అభేదభావముతో అత్యంతభక్తి పూర్వకంగా నమస్కరించుచున్నాను.

అజ్ఞానవశాత్తు నేను చేసిన తప్పులనన్నింటిని ❖ నీ ముందు ఒప్పుకొనుచున్నాను. నేను ఈ తప్పులకు పశ్చాత్తాపం చెందుతూ నీ క్షమకై అర్థిస్తున్నాను. ప్రభూ! దయతో నన్ను క్షమించు, నన్ను క్షమించు, నన్ను క్షమించు. ఆ తప్పులను మరల చేయకుండునట్లు నాకు శక్తిని ప్రసాదించు.

హే శుద్ధాత్మ భగవాన్! మాకు నీతోగల భేద భావము తొలగిపోయి మేమందరము నీతో అభేదతను పొందునట్లు ఆశీర్వదించు. మేము సదా నీతో అభేదతతో తన్మయాకారతను చెందెదము గాక!

(❖ గతంలో నీవు చేసిన తప్పులను గుర్తు తెచ్చుకోవాలి)

# ప్రతిక్రమణ : దివ్యమైన క్షమాపణా విధానము

నేను దాదా భగవాన్ సాక్షిగా ❖...................... యొక్క మనోవచన కాయము కంటె పూర్తిగా వేరైన పవిత్రాత్మకు నమస్కరించుచున్నాను.

నేను నా తప్పులను జ్ఞప్తికి తెచ్చుకొన్నాను (ఆలోచన) ❖❖

ఆ తప్పులకై నేను క్షమాపణ కోరుచున్నాను (ప్రతిక్రమణ)

ఆ తప్పులను మరల చేయనని దృఢముగా నిశ్చయించుకొనుచున్నాను (ప్రత్యాఖ్యాన్)

ప్రియాతి ప్రియమైన దాదాభగవాన్! ఈ దృఢ నిశ్చయమును పాలించు శక్తిని నాకు అనుగ్రహించు.

❖ మీ వలన గాయపడిన వ్యక్తి పేరు

❖❖ ఆ వ్యక్తిపట్ల మీరు ఒనర్చిన దోషాలను గుర్తుచేసుకోవాలి.

# తెలుగులో దాదా భగవాన్ పుస్తకాలు

| | |
|---|---|
| 1. | అన్ని చోట్లా సర్దుబాటు |
| 2. | విభేదాలను తొలగించడానికి |
| 3. | ఎలాగైనా జస్టిస్ జరిగింది |
| 4. | తన తప్పులకే తాను అనుభవిస్తాడు |
| 5. | క్రోధం |
| 6. | చింత |
| 7. | నేను ఎవరు? |
| 8. | భావనతో మెరుగుపడతాయి జన్మ-జన్మలు |
| 9. | మృత్యు సమయం దానికి ముందు, దాని తర్వాత... |
| 10. | ఆత్మ సాక్షాత్కారం |
| 11. | మానవ ధర్మం |
| 12. | సేవ, పరోపకారం |
| 13. | ప్రతిక్రమణ |
| 14. | భార్యాభర్తల దివ్య వ్యవహారం |
| 15. | అంతఃకరణ స్వరూపం |
| 16. | పాప-పుణ్యం |
| 17. | తల్లి-తండ్రి, పిల్లల వ్యవహారం |

❖ తెలుగులో మరిన్ని పుస్తకాలు జోడించబడుతున్నాయి మరియు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

❖ దాదా భగవాన్ పుస్తకాలు వివిధ భాషలలో అందుబాటులో ఉన్నాయి. గుజరాతీ, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, తెలుగు, కన్నడ, ఒరియా, మలయాళం, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, తమిళం, జర్మన్, స్పానిష్, రష్యన్, మొదలైనవి.

❖ 'దాదావాణి' పత్రిక ప్రతి నెలా మూడు భాషలలో ప్రచురితమవుతుంది : గుజరాతీ, హిందీ & ఇంగ్లీష్.

❖ అన్ని దాదా భగవాన్ పుస్తకాలు మరియు మ్యాగజైన్‌లు ఆన్‌లైన్ పుస్తక దుకాణంలో కూడా అందుబాటులో ఉన్నాయి : https://store.dadabhagwan.org

# దాదా భగవాన్ ఫౌండేషన్ తెలుగు యూట్యూబ్ ఛానల్




❖ ఇది అడాలజ్ దాదా భగవాన్ ఫౌండేషన్ యొక్క అధికారిక తెలుగు యూట్యూబ్ ఛానెల్.

❖ దిగువ లింక్ నుండి తెలుగు భాషలో సత్సంగ వీడియోలను చూడండి.

**'Dada Bhagwan Foundation Telugu' Channel:**

https://dbf.adalaj.org/yttelugu

*Open Link OR*

*Scan QR*

YouTube

---

*Dada Bhagwan Foundation Youtube video channels are available in other regional languages: Gujarati, Hindi, Marathi, Bengali, Tamil, Telugu, Kannada, Malayalam, Spanish, Portuguese, etc.*

## Contact details

Dada Bhagwan Parivar

**Adalaj:** (Main Center) **Trimandir,** Simandhar City, Ahmedabad-KalolHighway, Post: Adalaj, Dist. Gandhinangar, Gujarat, India - 382421
Phone: +91 79 3500 2100, +91 9328661166/1177
Email: info@dadabhagwan.org

**Mumbai:** **Trimandir,** Rishivan, Kajupada, Borivali (E)
**Phone:** 9323528901

**Pune:** **Trimandir,** Pune-Bengaluru Highway, near Khed-Shivapur, Varve BK, Dist-Pune, Maharashtra
**Phone:** 7203098409

| | | | |
|---|---|---|---|
| **Delhi** | : 9810098564 | **Bengaluru** | : 9590979099 |
| **Kolkata** | : 9830093230 | **Hyderabad** | : 9885058771 |
| **Chennai** | : 7200740000 | **Pune** | : 7218473468 |
| **Jaipur** | : 8890357990 | **Jalandhar** | : 9814063043 |
| **Bhopal** | : 6354602399 | **Chandigadh** | : 9780732237 |
| **Indore** | : 6354602400 | **Kanpur** | : 9452525981 |
| **Raipur** | : 9329644433 | **Sangli** | : 9423870798 |
| **Patna** | : 7352723132 | **Bhuvneshwar** | : 8763073111 |
| **Amravati** | : 9422915064 | **Varanasi** | : 9795228541 |

| | |
|---|---|
| **U.S.A** | : **DBVI Tel.** : +1 877-505-DADA (3232), **Email** : info@us.dadabhagwan.org |
| **U.K.** | : +44 330-111-DADA (3232) |
| **Kenya** | : +254 795-92-DADA (3232) |
| **UAE** | : +971 557316937 |
| **Dubai** | : +971 501364530 |
| **Australia** | : +61 402179706 |
| **New Zealand** | : +64 21 0376434 |
| **Singapore** | : +65 91457800 |

www.dadabhagwan.org



## తన తప్పులకే తాను అనుభవిస్తాడు

జేబు కట్ అయితే ఆ తప్పు ఎవరిది? ఇతని జేబు ఎందుకు కట్ అవలేదు, నీదెందుకు అయింది? మీ ఇద్దరిలో ఇప్పుడు దాన్ని ఎవరు అనుభవిస్తున్నారు? 'తన తప్పులకు తాను అనుభవించవలసిందే!'

'తన తప్పులకు తాను అనుభవిస్తాడు' ఈ నియమమే మోక్షానికి తీసుకెళ్తుంది. నా తప్పులను నేను ఎలా వెతకాలి అని నన్ను ఎవరైనా అడిగితే, 'నువ్వు ఎక్కడెక్కడ అనుభవించవలసివచ్చింది?' అని అడుగుతాను. అవే నీ తప్పులు. అలా అనుభవించావంటే నీవేం తప్పులు చేసుంటావు? అది వెతికి పట్టుకో. మరి రోజంతా అనుభవించవలసి వస్తుంది కనుక, ఏం తప్పు చేసివుండవచ్చు అన్నది వెతికి పట్టుకో. మనం మన తప్పులతోనే బంధితులమైవున్నాము. ఎవరో వచ్చి మనల్ని బంధించలేదు. ఆ తప్పు పూర్తయితే ఇక ముక్తి.

–దాదాశ్రీ

मूल दीपक से प्रगटे दीपमाला

dadabhagwan.org

ISBN 978-93-85912-00-9

Printed in India

Price ₹ 50